BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# ఆధునిక తెలుగు కవిత్వంలో దిగంబర కవిత్వోద్యమం - సామాజిక స్పృహ

- డా॥. కొయ్యా శ్రీనివాసులు, తెలుగు విభాగాధిపతి, యస్.టి.యస్.యన్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కదిరి.

స్వాతంత్ర్యం వచ్చాక తెలుగు సాహిత్యంలో అవతరించిన ఉద్యమం దిగంబర కవిత్వోద్యమం ఈ దిగంబర కవిత్వోద్యమానికి కారకులు ఆరుమంది కవులు, వారు నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండ రాజు, భైరవయ్య, మహాస్వప్న అనే ఆరుమంది దిగంబర కవిత్వోద్యమాన్ని ముందుకు నడిపించారు. దిగంబర కవుల అసలు పేర్లు నగ్నముని - మానేపల్లి హృషికేశవరావు, నిఖిలేశ్వర్ - యాదవ రెడ్డి, చెరబండ రాజు - బద్ధం భాస్కర్ రెడ్డి, జ్వాలాముఖి - వీరవెల్లి రాఘవాచార్యులు, మహాస్వప్న - కమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, భైరవయ్య - మన్‌మోహన్ సహాయ్, దిగంబర కవులు కుల వ్యవస్థకు వ్యతిరేకం కాబట్టి తమ పేర్ల చివరవున్న రావు, రెడ్డి, రాజు, ఆచార్యులు మొ॥ కుల గౌరవ సూచక పేర్లకు బదులు కొత్తపేర్లు ధరించారు. దిక్కులు అంబరంగా కలవారు దిగంబరులు, యోగివేమన వలె భౌతిక దిగంబరత్వం లేదు. వీరిది కేవలం మానసిక దిగంబరత్వం మాత్రమే. ఈ ఆరుగురు దిగంబర కవులుగా ఏర్పడి 1965-1968 సంవత్సరాల మధ్య, మూడు కవితా సంకలనాల్ని వెలువరించి తెలుగు సాహిత్యంలో సంచలనాన్ని సృష్టించారు. వీరు తమ కవితల్ని "దిక్"లుగా ప్రకటించుకున్నారు. వీరు అభ్యుదయ కవితా ధోరణి పై తీవ్రంగా తిరుగుబాటు చేసి, కులాలు, మతాలు, రాజకీయాలు, సిద్ధాంతాలతో తమ దిగంబర కవిత్వానికి సంబంధం లేదని నిర్ద్వంగా ప్రకటించుకొన్నారు.

దిగంబర కవులు తమ కవిత్వాన్ని గురించి వారే ఈ విధంగా చెప్పుకున్నారు.

- "నేటి చెత్త వ్యవస్థని సమూలంగా తొలగించి, నిత్యనూతన మహత్తర వ్యవస్థ కోసం తవన పడుతున్న వాళ్ళు" దిగంబర కవులు.
- "మంచికోసం, మనిషిలోని నిప్పులాంటి నిజమైన మనిషి కోసం, కపటం లేని చిరునవ్వు చిందే సమాజం కోసం" ఎలుగెత్తి నిల్చిన వాళ్ళు దిగంబర కవులు.
- "జీవితానికి అర్థం లేదని, నిరర్థక జీవన విధానంతో మనిషి జీవించలేడు. శూన్యంలో ఎక్కడో ఒక మూల లేశమైనా కానీ ఆశాకిరణం దాగివుంది" అన్న అభిప్రాయం గలవారు దిగంబర కవులు.

తెలుగు సాహిత్యంలో దిగంబర కవిత్వోద్యమానికి ఒక ప్రత్యేకత వుంది. ఆరుగురు కవులు కలిసి ఒకటిగా చేరి కవిత్వోద్యమాన్ని లేవదీయటం ఒకటైతే, శాలివాహనాది పూర్వశకాన్ని, ప్రస్తుత క్రీస్తు శకాన్ని కాలదన్ని దిగంబర శకాన్ని చేపట్టారు వీళ్లు, ప్రభవ, విభవాది సంవత్సరాలకు తిలోదకాలు అర్పించి, నగ్నమాది సంవత్సరాలకు నీరాజనం పలికారు. గ్రీష్మ, వసంతాది ఋతువుల్ని త్రోసిరజని ఆశ, మదిరాది ఋతువులకు ఆహ్వానం పలికారు, ఆది, సోమ వారాలను ప్రక్కన పెట్టి, స్నేహ, విశృంఖలాది వారాలకు జై కొట్టారు. ఈ విధంగా తెలుగు సాహిత్యంలో దిగంబర కవిత్వోద్యమం ఎన్నో ప్రత్యేకతలు చాటుకుంది. ఈ ప్రత్యేకతలను సాహితీ విమర్శకులు అపరిణత, బాల్య చేష్టలుగా కొట్టిపడేశారు.

దిగంబర కవులు మొదటి సంపుటాన్ని 1965వ సం॥ లోనూ, రెండవ సంపుటాన్ని 1966వ సం॥లోనూ, మూడవ సంపుటాన్ని 1968వ సం॥లోనూ ప్రచురించారు. దిగంబర కవులు మూడు సంపుటాల్లో కలసి రాసిన మొత్తం దిక్కులు తొంభై మూడు (93)

| | 1965 సం॥ | 1966 సం॥ | 1968 సం॥ | | మొత్తం |
|---|---|---|---|---|---|
| నగ్నముని | 4 | 7 | 14 | = | 25 |
| నిఖిలేశ్వర్ | 4 | 9 | 11 | = | 24 |
| చెరబండరాజు | 4 | 7 | 09 | = | 20 |
| భైరవయ్య | 4 | 4 | 04 | = | 12 |
| జ్వాలాముఖి | 2 | 2 | 02 | = | 06 |
| మహాస్వప్న | 3 | 1 | 02 | = | 06 |
| మొత్తం | 21 | 30 | 42 | = | 93 |

దిగంబర కవులు తమ దిక్కుల్లో రాజకీయ, సాంఘికాది రంగాల్ని విమర్శించారు. రాజకీయ నాయకులు, ఛోటామోటా లీడర్లు, ధన పిశాచి బాబాలు, మతోన్మాదులు, ప్రభుత్వతొత్తులుగా మారిన కవులు, కళను వ్యాపారం చేసిన కళాకారులు, సనీ హీరోలు మొ॥ అంశాలను గ్రహించి, వాటిని తమ కవిత్వంలో ప్రతిబింబించారు. అంతేగాకుండా ప్రాచీన ఛందస్సు పట్ల, ప్రబంధ కవిత్వం పట్ల, అకాడమీల పట్ల, సెక్స్ సాహిత్యం పట్ల, పితృస్వామ్య వ్యవస్థ దుర్మార్గాల పట్ల, స్త్రీ, పురుష సమానత్వం పట్ల, పాలకుల అవినీతి పట్ల, నిరుద్యోగం పట్ల దిగంబర కవులు తమ కవితా సంకలనాల్లో స్పష్టమైన అభిప్రాయాన్ని ప్రకటించారు.

దిగంబర కవులు తమ దిక్కుల్లో నేటి వ్యవస్థకు మూల కారణం ఆర్థిక వ్యవస్థ, ఈ ఆర్థిక వ్యవస్థ దురవస్థకు ప్రధాన కారకులు రాజకీయ నాయకులు అంటుంది.

"జడలు కట్టిన శిరోజాల కొనలు
పట్టుకు వేళ్ళాడుతున్న
పేలు
నాయకులు"

జడలు కొనలు పట్టుకు వేలాడుతున్న 'పేలు' కింద పడే దశలో ఉన్నాయని, వేళ్ళాడేవి ఎంతో సేపు స్థిరంగా ఉండలేవని, అలాగే రాజకీయ నాయకులకీ కూడా కాలం సమీపించినదని, రాజకీయ నాయకులను 'పేల'తో పోల్చారు దిగంబర కవులు.

'ఇపుడు కొత్తరకం కొజ్జాలు దిగారు
లజ్జలేని బొజ్జలున్న కొజ్జాలు దిగారు
యూనిఫారం సరిచేసుకుంటూ
అయిదేళ్ల కొకసారి ప్రేమ వొలకబోస్తూ
బాకాలతో భజంత్రీలతో మందీ మార్బలంతో
వస్తున్నారు'

రాజకీయ నాయకులు వేసే వేషాల్ని, అనుకరించే విధానాన్ని నిశితంగా విమర్శించారు. ఐదేళ్ల కొకసారి వచ్చి, అనురాగం ఒలకబోస్తూ, వంగి వంగి దండాలు పెడుతూ ఓట్లివ్వమని అభ్యర్థిస్తారు. ఇది అచ్చంగా 'కొజ్జాల మేళం' లాగా ఉన్నదని దిగంబర కవుల భావన.

'మజిలి మజిలీకి వేశ్య
కొత్త చీర మార్చుకున్నట్టు
నపుంసకుడు పురీషాన్ని
ప్రతినిమిషం నలిపినట్లు
పార్టీలు మారే పగటి వేషగాళ్లు'

రాజకీయ నాయకులు నాటి నుండి నేటి దాకా తమకు ప్రయోజనం లేదు అనిపిస్తే పార్టీలు మారడం, పాత పార్టీని విమర్శిస్తూ, కొత్త పార్టీని పొగడుతూ ఉండడం దీన్ని దిగంబర కవులు దీన్ని నీచోపమతో సూచించారు. రాజకీయ నాయకులు అధికార దాహంతో తామేం చేస్తున్నామో గమనించటం లేదని అందుకే దిగంబర కవులు వారిని 'పగటి వేషగాళ్లు'గా అభివర్ణించారు. కుహనా

రాజకీయ నాయకుల పైన తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు.

దిగంబర కవులు ప్రాచీన కవితా సంప్రదాయాన్ని, భావకవిత్వాన్ని, అభ్యుదయ కవిత్వాన్ని, ప్రముఖ కవుల్ని ఈసడిస్తూ కవిత్వాన్ని రచించారు.

'నన్నయను నరేంద్రుడి బొందలోనే
నిద్రపోనియ్యి ......................................'

అంటూ నన్నయ నించి తమ ముందటి తరం కవుల వరకు అందరికీ 'గుడ్‌బై' చెప్పి తమ ఉద్యమాన్ని ప్రారంభించారు. దిగంబర కవులు భాషాపరంగా కూడా ఎదురుతిరిగారు.

'అందమైన ఆడదాన్ని వెతికితెచ్చి
ఊపిరాడని గదిలో బంధించి
వొయ్యారపు ఊహలపల్లకిలో ఊరేగించి
పాదలు పట్టుక వ్రేలాడే కవి
కోలు కుంటా వెపుడు నీ తరతరాల వ్యాధి' అనీ
'ఎవత్తెవే నీవ్వు
స్త్రీవా, భావ కవివా, కొజ్జావా?
................................'

దిగంబర కవులు ప్రాచీన సాహిత్యంతో పాటు, భావ కవితా దృక్పథాన్ని ఈసడించుకొన్నారు.

'లారీ నిండా పుస్తకాలు రాసి
లారీలా అరచే
కుల, మతతత్వ 'సామ్రాట్టులు' .................. అంటూ ప్రముఖ కవుల్ని కూడా దుయ్యబట్టారు.

దిగంబర కవులు తమ దిక్కుల్లో సాంఘిక వ్యవస్థని కూడా గర్హించారు. "ఆడది అంటే రాత్రి తన కింద పడుకొనే డన్‌లప్ పిల్లో" అన్న పనికిమాలిన మనస్తత్వాన్ని, ధన వ్యామోహాన్ని, కట్నాలు, వ్యభిచార గృహాలు, సమాజం పట్ల బాధ్యత లేని అపరిణిత వెన్నెముక లేని యువకుల్ని, యాంత్రిక జీవనం గడుపుతున్న ప్రజల్ని, వీళ్ల ఎక్కువగా విమర్శించారు.

'ఎక్కడ బతుకుతున్నావు నువ్వు
ధనం కుష్టు రసిమీదా హొదాల రాచపుళ్ల మీదా
పీనుగు పెంటల అలగా జనం రస్తాల మీదా'
అని

డబ్బున్నవాడు డబ్బు సంపాదనలో పడి ఏం చేస్తున్నాడో తనకే తెలీని పరిస్థితికి కొంత మంది ధనికులు వచ్చారని వారిని తమ కవితల్లో గర్హించారు.

'నిన్న రాత్రి ఎన్ని గంటలకు తిరిగి
నీ పెళ్ళాన్ని వాడి మేడ నుండి యింటికి తీసుకొచ్చావు'

డబ్బు సంపాదనలో పడి నీతి, నిజాయితీ, అభిమానం, వ్యక్తిత్వం అన్న పదాల్ని డబ్బు వ్యామోహం వున్న మనుషులు వాటిని మరచి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని సాక్షిగా పెండ్లాడిన భార్యను సైతం పరాయివాడికి తార్చడానికి వెనుదీయని వాళ్లను నిలదీసి ప్రశ్నించారు దిగంబర కవులు.

నేటి సాంఘిక వ్యవస్థలో రాజకీయ నాయకులే గాకుండా ఛోటా మోటా నాయకులు కూడా అరాచకాలకు కారణమవుతున్నారని వారిని

'గాది కింద పందికొక్కు
ఊరికంత అదే దిక్కు'
అంటారు దిగంబర కవులు.

దిగంబర కవులు బాబాలు, మతాధిపతులు, జియ్యర్లు వారి మత మౌఢ్యాన్ని ఖండిస్తూ

'జనాన్ని జాతి నరనరాన్ని, మత మౌఢ్యాన్ని తీర్చి తీర్చి
వయసులో నానా పాయసాలు మరిగి మరిగి
క్రొవ్వెక్కిన పిట్టగూళ్ళ తల బుట్టల బాబాలే
చక్రవర్తుల్లా ఊరేగే జగద్గురు సాములోర్లే
ఈ కుష్టు వ్యవస్థకు మూల విరాట్టులు'
అంటూ ప్రజల్ని చైతన్య పరిచారు.

'చీము నెత్తురూ వున్న మానవుడు
మానవత్వాన్ని తప్ప మరో మతాన్ని అంగీకరించడు'
అంటూ కూడా తమ దిక్కుల్లో తార్కిక నిర్దేశం చేశారు.



Scanned with OKEN Scanner

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దిగంబర కవులు అంతర్జాతీయ బావంతో విశ్వశాంతిని కాంక్షించారు.

'అణ్వాహంకారంతో కావర మెక్కిన
అగ్రరాజ్య శ్వేనాలకు రెక్కలు నరికి
ఈకలు పెరికి చూపాలనుంది'

ప్రపంచమంతా ఒకటే, మానవులందరూ ఒకటే అనే విశ్వమానవ భావన దిగంబర కవుల్లో కనబడుతుంది.

నగర జీవనంపై దిగంబర కవులు దృష్టి పడింది. నగర జీవితం యాంత్రికంగా మారిపోయిందని వీరు అవేదన చెందారు.

'ఈ దేశంలోని ప్రతి నగరం
నవనవలాడే మహా గాయం
దూరం నుండి అది ఎర్రగులాబి
దగ్గరికి వెడితే రక్తస్రావపు వ్రణం'

నగరంలో ప్రజా జీవనాన్ని వారు పడే బాధల్ని, కష్టాల్ని దిగంబర కవులు ఏకరువు పెట్టారు.

సమాజంలో నివసిస్తున్న పేదలపై దిగంబర కవులు సానుభూతిని వ్యక్తం చేశారు. భూస్వాములపై తీవ్రమైన నిరసనను వ్యక్తం చేశారు.

'అలగా జనం ఆర్తనాదాలను
కుక్కల మొరుగుడని విర్రవీగే
కామాంధుల కళ్ళు పీకమని ' అంటూ పేదలు భూస్వాములపై తిరగబడాలని ఉద్భోదించారు.

ఈ విధంగా సంఘంలో ఊపిరి పీల్చే ప్రతిమనిషి ఉనికి కోసం తపనపడి అతడి భావిని చేసి వెక్కి వెక్కి ఏడ్చి పిచ్చెత్తి ప్రవహించిన కవిత దిగంబర కవిత కనుక ఈ కవితలో సామాజిక స్పృహ వుంది. ప్రియురాలి పదాల గునగునల్ని గాక, సాటి మానవుల కష్టాల్ని చూసి స్పందించిన వాళ్లు దిగంబర కవులు. సంఘంలోని అత్యధిక ప్రజలకు ఏది అవసరమో దాన్ని తమ కవితలో చొప్పించి ప్రజలలో, పాఠకుల్లో సామాజిక స్పృహ కలిగించారు.

దిగంబర కవుల ప్రభావం తెలుగు సాహిత్యంపై బాగా పనిచేసి అభ్యుదయ కవిత్వం తర్వాత తెలుగు సాహిత్యంలో ఏర్పడిన స్తబ్దతను 'దిగంబర కవిత్వం' తొలగించినదని చెప్పక తప్పదు. అందుకే శ్రీశ్రీ

'దిగంబర కవులు
ముళ్ళ గులాబి పువ్వులు
ఆగ్రహ భార్గవులు
ప్రభువుల శిరసులపై పరశువులు
పగబట్టిన చక్షుశ్రవులు'

అంటూ ప్రశంసించాడు. దిగంబర కవిత్వంలో 'అశ్లీలం' అన్న విమర్శ ఎక్కువగా వినబడుతుంది. కానీ స్వేచ్ఛగా కవులు, కళాకారులు, రచయితలు తమ అభిప్రాయాల్ని, అనుభూతుల్ని వ్యక్తీకరించడానికి అవకాశం కల్పించింది, మార్గ నిర్దేశం చేసింది మాత్రం దిగంబర కవిత్వోద్యమమే. మూడు సంవత్సరాలు మాత్రమే నడిచినా ఆ దిగంబర కవిత్వోద్యమ ప్రభావం విప్లవ, స్త్రీవాద, దళితవాద కవిత్వోద్యమాలకు స్వేచ్ఛగా భావ ప్రకటన విషయంలో మార్గదర్శకమయింది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

**ఆధార గ్రంథాలు :**

1. స్వాతంత్ర్యోత్తర కాలాన తెలుగు కవిత - యన్.భక్తవత్సల రెడ్డి
2. తెలుగు సాహిత్య చరిత్ర - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న
3. అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు - ఆచార్య పేర్వారం జగన్నాథం
4. ఆధునిక తెలుగు సామాజిక కవిత్వ ఉద్యమాలు - ఆచార్య కేతవరపు రామకోటి శాస్త్రి
5. ఆధునిక తెలుగు సాహిత్యంలో భిన్న ధోరణులు - ఆచార్య కె.కె.రంగనాథాచార్యులు

★★★



Scanned with OKEN Scanner

BHAVAVEENA Spl. Issue
Vol. 19, Issue. 10, October 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 భావవీణ UGC CARE List Group - 1 Journal under Arts and Humanities Category

# జాతీయోద్యమ తెలుగు కవిత్వంలో పాట, పద్యం

- డా॥. కొయ్యా శ్రీనివాసులు, తెలుగు విభాగాధిపతి & లెక్చరర్, యస్.టి.యస్.యన్. ప్రభుత్వ కళాశాల, కదిరి.

తెలుగు వారిలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని రగిలింప జేయడంలో తెలుగు సాహిత్యం పాత్ర అమేయమైనది. జాతీయోద్యమ నేపథ్యంలో పలు ప్రక్రియల్లో రచనలు వెలువడ్డాయి. తెలుగు వారికి పద్యం అన్నా, పాట అన్నా పంచప్రాణాలు. అందుకే పద్యప్రక్రియలకు తెలుగువారు వెయ్యేళ్లపాటు నీరాజనాలు పలికినారు. పాటను తెలుగు వారు జానపద పాటల రూపంలో బ్రతికించుకుని, ప్రతి సందర్భంలోనూ పాటరూపంలో కైకట్టి పాడడం ద్వారా పాటకు తెలుగు సంస్కృతిలో ఎంత విశిష్టమైన స్థానం ఉందో మనందరికీ అవగతమే. జాతీయోద్యమంలోనూ, విప్లవ సాహిత్యోద్యమంలోనూ, తెలంగాణా ప్రత్యేక ఆవిర్భావోద్యమంలోనూ తెలుగు పాట తనవంతు పాత్ర పోషించింది. తెలుగు సాహిత్యంలో అత్యంత శక్తివంత మైన, ఆకర్షణీయమైన ప్రక్రియల్లో పద్యం, పాట విశిష్ట మైనవి.

రాజమహేంద్రవరంలో 1907లో బిపిన్ చంద్రపాల్ స్వదేశీ ఉద్యమంలో భాగంగా సభ ఏర్పాటుజేశారు. ఆ సభలో బిపిన్‌చంద్రపాల్ ఆంగ్ల ప్రసంగంతో ప్రభావి తుడైన ప్రసిద్ధ కవి, రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు చెప్పిన పద్యం ఆనాడు ఎంతో ప్రఖ్యాతి చెందింది.

"భరతఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి" - దీన్ని

సాహితీ విమర్శకులు తెలుగులో వచ్చిన తొలి జాతీయోద్యమ రచనగా పేర్కొన్నారు. చిలకమర్తి వారు ఎంతో జాతీయ భావ స్ఫూర్తితో రచించిన

"చెరసాలల్ పృథు చంద్రశాలలెయగున్, చెదోయి గిలించున
య్యరదండల్ విరిదండలయ్యెడున్, హేయంబైన చోడంబలే
పరమాన్నంబగు, మోటు కంబళులు దాల్పన్ పట్టుసెల్లాలగున్
స్థిరుడై యేనరుడాత్మ దేశమును భక్తింగొల్చున వ్వానికిన్"

ఈ పద్యం ద్వారా తెలుగువారిలో జాతీయోద్యమ చైతన్యం నింపటంతోపాటు, తదనంతర కవులకు పరోక్షంగా మార్గదర్శకులయ్యారు.

రాయప్రోలు సుబ్బారావు రచించిన 'జన్మభూమి' గేయం ఎంతో చైతన్యాన్ని, స్ఫూర్తిని రగిలించింది.

"ఏదేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కిన ఎవ్వరెదురైన
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీజాతి నిండు గౌరవము" - అని

జాతీయాభిమానం రగిలించే కవిత్వం రచించారు. పూర్వ పుణ్యం వల్ల ఈ స్వర్గఖండంలో జన్మించావని ప్రబోధించారు. రాయప్రోలు వారు తన కవితావర్ణనలో దేశితనం, భాషా నిర్మాణంలో మార్గతత్వం పాటించి రచించిన ఈ గేయం జాతీయోద్యమం కాలంలోనే గాక, ఏ కాలంలోనైనా పాడుకోదగ్గ గొప్పరచన. అందుకే ఇది దేశభక్తి గేయాలలో మణిమకుటాయమానంగా నిలిచిన రచనగా స్థిర కీర్తినందుకొంది.

భారత జాతీయతను ప్రబోధించిన కవుల్లో గురజాడ అప్పారావు ఒకరు. ఆయన రచించిన 'దేశభక్తి' గేయంలో జాతీయ అభిమానంతో పాటు విశ్వమానవ ప్రేమను ప్రబోధించి సంకుచిత తత్వానికి కూడా సమాధికట్టాడు.

"దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా



Scanned with OKEN Scanner

వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్" - అని ఉద్బోధించిన ఈ గేయంలో

"సొంతలాభం కొంతమానుకొని
పొరుగువారికి తోడుపడవోయ్
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్" - అని ఎలుగెత్తి చాటినాడు గురజాడ దేశభక్తి గేయము కొందరి దృష్టిలో వాచకపుస్తకములలోని నీతులు వంటిది మాత్రమే. కానీ శ్రీశ్రీ వంటి మహాకవికి "సమస్త ప్రపంచ మహాజనుల జాతీయగీతం"గా కనిపించిది, వినిపించింది. దేశభక్తికి, జాతీయతకు సరియైన అర్థమును మనవతా దృష్టితో రంగరించి రచించిన "దేశభక్తి" గేయం అంతర్జాతీయ ప్రసిద్ధికెక్కింది.

ప్రముఖ హేతువాద రచయిత, సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు 'కవిరాజు'గా కీర్తించబడే త్రిపురనేని రామస్వామి చౌదరి స్వాతంత్ర్య ఉద్యమ రోజులలో జాతీయోద్యమానికి స్ఫూర్తినిచ్చే అనేక దేశభక్తి గీతాలు రచించాడు ఆయన రచించిన గేయాలలో అత్యంత ప్రసిద్ధమైనది.

"వీరగంధముదెచ్చినారము
వీరుడెవ్వడో తెల్పుడీ
పూసిపోదుము మెడను వైతుము
పూలదండలు భక్తితో" అనే 'వీరగంధము' గేయంలో
"నడుము గట్టిన తెలుగు బాలు(డు
పాఱిపోవండెన్నడున్' - అని సాగే ఈ గేయం చివరలో
"తెలుగు బాలు(డ యింపునింపుము
తెలుగు బాలు(డ పేరు పెంపుము" అంటూ తెలుగు జాతి వీరజాతి అని, శత్రువులకు వెన్ను చూపలేదని జాతికీర్తి వైభవాన్ని ఇనుమడింపజేసిన ఈ గేయంలో తెలుగు బాలలకు దేశభక్తి ప్రబోధం చేశాడు కవిరాజు.

జాతీయోద్యమ కాలంలో పాట ప్రధాన ప్రచార సాధన మైంది. ఇది విస్తృత స్థాయిలో ప్రజాదరణ పొందింది. కొంతమంది కవులు గాంధీపై మంగళారతులు రచిం చారు. పలు పద్యకవ్యాలు వెలువడ్డాయి. సంఘ సంస్కరణ, గాంధేయవాదాల సమ్మేళనంతో వచ్చిన కావ్యాలు గొప్ప గౌరవాన్ని పొందాయి. భరతమాత మాతృ స్వరూపం, గతం, దేశభక్తి, స్వాతంత్ర్యోద్యమంలోని ముఖ్య ఘట్టాలు, జాతీయజెండా, మద్యనిషేదం, హరిజనోద్యమం, సహాయనిరాకరణ, ప్రబోధం, రాట్నం, పరాయి పాలన వ్యతిరేకత, జాతీయ నాయకులు మొదలైనవి జాతీయోద్యమ కవితా వస్తువుగా పద్య కావ్యాలు, గేయాలు, పాటలుగా రూపుదిద్దుకొన్నాయి.

వేదుల సత్యనారాయణ శాస్త్రి, దువ్వూరి రామిరెడ్డి, తుమ్మల సీతారామమూర్తి చౌదరి, విశ్వనాథ సత్య నారాయణ వంటి కవిపుంగవులు దేశభక్తి కవిత్వంతో జాతీయోద్యమ తెలుగు కవిత్వానికి పుష్టి చేకూర్చారు.

"శ్రీ గాంధీనమం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
శ్రీ గాంధీనే మేము నమ్మేం నమ్మేం
మరి ఇతరులను మేము నమ్మాం నమ్మాం" - దామరాజు పుండరీకాక్షుడు

వంటి భజన కీర్తనలు గాంధీపై ఎన్నో వచ్చాయి. "జయ గాంధీ దేవా మంగళం జయ మంగళం" అనే మంగళ హారతులు వెలువడ్డాయి.

"కొల్లాయి గట్టితేనేమి - మా గాంధీ కోమటై పుట్టితేనేమి
వెన్నపూసా మనసు, కన్నతల్లీ ప్రేమ - పండంటి మోముపై బ్రహ్మతేజస్సు
చకచక నడిస్తేను జగతి కంపించేను - పలుకు పలికితేను బ్రహ్మ వాక్కేను" - అను బసవరాజు అప్పా రావు రాసిన గేయం తెలుగు జాతీయోద్యమ కవిత్వంలో గాంధీజిని తిరుగులేని నాయకుడిగా నిల్పింది.

స్వాతంత్ర్యోద్యమ కవిత్వంలో మహాత్మాగాంధీపై వచ్చి నంత కవిత్వం మరి ఏ అంశంపైనా రాలేదు. అది గాంధీ నాయకత్వ ప్రభావం, గాంధీ వ్యక్తిత్వ ఔన్నత్యమే కారణం.



Scanned with OKEN Scanner

మహాత్ముని ఆస్థానకవిగా పేరొందిన తుమ్మల సీతారామ మూర్తి చౌదరి గారు

"గాంధీయుగమున పుట్టితి, గాంధీ నడుపు
నుద్యంబుల నలిగితి నోపినంత
గాంధి నీక్షించితిని గాంధీ కవిత వ్రాయ
గంటి నీ జన్మమునకు నీ పాట చాలు" అంటూ

పొంగిపోయారు. తెనుగు లెంకగా సుప్రసిద్ధుడైన ఆధునిక పద్యకవుల్లో అగ్రగణ్యుడు తుమ్మల సీతారామమూర్తి చౌదరి, అభినవ తిక్కనగా బిరుదాంకితుడైన తుమ్మల వారు తెలుగు జాతీయోద్యమ కవిగా అనేక పద్యకావ్యాలు రచించారు. ఆయన రచించిన "ఆత్మకథ, మహాత్మకథ, అమరజ్యోతి, సర్వోదయగానము, గాంధీగానము, మహాత్మాగాంధీ తారావళి, రాష్ట్రగానం, ఉదయగానం" ఇవన్నీ అచ్చమైన జాతీయోద్యమ తెలుగు పద్యకావ్యాలే

"ఆంధ్రుడవై జన్మించితి
వాంధ్రుడవై యనుభవింపుమీ యుర్విభవం
బాంధ్రుడవై మరణింపుమి
ఆంధ్రత్వము లేని బ్రతుకు నాసింపకుమీ" - అని

"రాష్ట్రగానం"తో జాతీయతా ప్రబోధాత్మకాలైన కావ్యాలు రచించి తెలుగు పద్యకవిత్వానికి ఆధునికకాలంలో వ్యాప్తి కలిగించిన మహాకవులలో తుమ్మల శ్రేష్టుడు.

మంగిపూడి వేంకట శర్మ గాంధీ అనుయాయిగా అభ్యుదయ జాతీయభావాలతో పద్యాలు రాశారు. అస్పృశ్యతపై మంగిపూడి రాసిన 'నిరుద్ధ భారతం' పద్యకావ్యం మొట్టమొదటిది.

"పరతంత్రత సౌఖ్యహరము
పరతంత్రత ప్రాణమాన భంగకరంబున్
పరతంత్రత బహుహేయము
నరకమువలె భరతమాత! న్యాయసమేతా!" - అంటూ

సంస్కరణాదృక్పథంతో 'శ్రీగాంధీ నామం మరువాం మరువాం సిద్ధము జైలుకు వెరువాం వెరువాం' అనే పాటను ఆనాటి జనం ఒక మంత్రంలా జపించారు.

గరిమెళ్ళ సత్యనారాయణ తెలుగు జాతీయోద్యమ కవిత్వంలో రచించిన "మాకొద్దీ తెల్లదొరతనం" గేయం చారిత్రాత్మక పాత్ర పోషించింది. అది సామాన్య ప్రజల వాణిగా స్వాతంత్ర్య సమర శంఖారావంగా మార్మోగింది.

పల్లవి : మా కొద్దీ తెల్లదొరతనము దేవ
మా కొద్దీ తెల్లదొరతనము
అను పల్లవి: మా ప్రాణాలపై పొంచి
మానాలు హరియించే ॥మాకొద్దీ॥ -

జానపద బాణిలో సూటిగా హృదయానికి తాకే రీతిలో గరిమెళ్ల గేయాన్ని పాడుతుంటే ప్రజలు ఉర్రూతలూగే వారంట!

"నూటనలుబదినాల్గు నోటికి తగిలించి
మాటలాడవద్దంటాడు; మమ్ము
పాటపాడవద్దంటాడు; టోపీ
తీసివీపున బాదుతాడు" అంటూ ఆంగ్లప్రభుత్వ

దమననీతిని నిష్కర్షగా ఎదురించాడు.

తెల్లదొరల 160 ఏళ్ల దౌర్జన్యాన్ని కళ్లకు కడుతూ 160 పాదాలుగా సాగే ఈపాట ప్రపంచ సాహిత్యంలో అతి పెద్దపాటగా చరిత్రకెక్కింది. గరిమెళ్ల నిజ జీవితంలో దుర్భర దారిద్ర్య బాధతో అన్న మాటలు "కొందరు త్యాగం చేయవలె, కొందరు దారిద్ర్యముతో నశించవలె, పూర్తిగా నాశనమైన గాని దేశమునకు స్వరాజ్యం రాదు" అంటూ తన యావజ్జీవితం స్వాతంత్ర్య సమరానికి ధారపోసి, బ్రిటీషు సామ్రాజ్యవాదులను గడగడలాడించి అనేక ఏండ్లు జైలు శిక్షలు అనుభవించిన తెలుగు జాతీయకవి గరిమెళ్ల.

"మా కొద్దీ తెల్ల దొరతనం" గీతాన్ని గరిమెళ్ల 1922లో రచించారు ఈ గీతంలో అర్థంకాని పద ప్రయోగం ఎక్కడా లేదు. మొత్తం గీతంలోనూ చక్కని భావ అన్వయం ఉంది. ఈ గీతం బ్రిటీష్ వారి పరిపాలనలోని క్రూరత్వాన్ని, కౌటిల్యాన్ని స్పష్టపరిచింది. ఇది వైయక్తికంగా పాడు కొనేందుకు, సామూహిక స్థాయిలో ఆలపించేందుకు



Scanned with OKEN Scanner

కూడా చక్కని సాధనమైంది. ఈ గీతంలో ఎక్కడా అభ్యర్థన, ప్రాధేయపడడం వంటి లక్షణాలు లేవు. ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి జాతీయోద్యమంలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దాలనే తపన గరిమెళ్ల గీతంలోని ప్రతి అక్షరం ప్రతిబింబిస్తుంది. కొన్ని వందల పుటల మహాకావ్యానికి దక్కే కీర్తి కన్నా, కొన్ని పంక్తుల్లో ముగిసిన ఈ పాటకు ఎక్కువ ప్రఖ్యాతి లభించింది. ప్రసిద్ధ జాతీయ నాయకులుగా పేరుబడసిన వారు తీసుకురాలేక పోయిన చైతన్యాన్ని గరిమెళ్ల తన పాట ద్వారా తీసుకొచ్చారని సాహితీ విమర్శకుల అభిప్రాయం. శ్రీశ్రీ తన వచన రచనల్లో గరిమెళ్ల గీతానికి ఘనమైన కితాబునిచ్చారు.

వడ్డాది సీతారామాంజనేయులు, శ్రీ పూడిపెద్ది కాశీవిశ్వనాథ శాస్త్రి కలసి రచించిన "దండాలు దండాలు భరతమాత" గేయం ఎంతో ప్రాచుర్యం పొందింది. ఆ పాట ఆంగ్లేయుల పాలనను విశదపరుస్తుంది.

"దండాలు దండాలు భారతమాత
నీవందుకొని దీవించు భారతమాత
కుంఫినీ వాడు దిగినాక భారతమాత
మాకొంపల్ని కూల్చినాడే భారతమాత" - అంటూ సాగే ఈ గేయంలో "కుంఫినోడ్ని కూలదోసి భారతమాత నీ కొంప నిలబెడతారు భారతమాత" జంటకవులు ఏనాటి కైనా స్వాతంత్ర్యం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వడ్డాది కవి స్వాతంత్ర్యోద్యమంలో కూడా పాలు పంచు కొన్నారు. భావకవిత్వంలో చిరస్థాయిని అందిన కవిత్వం రచించిన దేవులపల్లి కృష్ణశాస్త్రి రచనల్లో కూడా దేశభక్తి ప్రవహించింది.

"జయ జయ జయ ప్రియభారతి
జనయిత్రీ దివ్యధాత్రి!
జయ జయ జయ శత సహస్ర
నరనారీ హృదయ నేత్రీ!" - అంటూ ఆయన రచించిన గీతం ఎంతో ప్రసిద్ధి చెందింది.

"స్వాతంత్ర్య రథం! స్వాతంత్ర్య రథం
అదిగదిగో అదే అదే అదే
స్వాతంత్ర్య రథం! స్వాతంత్ర్య రథం
శీత ధరాధర నేత్వంతర నర
నారులతో స్వాతంత్ర్య రథం" గేయం కూడా దేవులపల్లి కలం నుండి జాలువారిందే!

ప్రసిద్ధ కవి దువ్వూరి రామిరెడ్డి "మేలుకో భారత కుమారా మేలుకోరా తరుణధీరా ...." అనే గేయాన్ని రచించారు. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య గుంటూరు జిల్లా చీరాల - పేరాల సత్యాగ్రహంతో ప్రసిద్ధులు, ఆయన స్వయంగా చక్కని కవి ఆనాటి జాతీయోద్యమానికి ఉపకరించే గీతరచనలు చేశారు. ఇవి భజనపాటల రూపంలో ఉన్నాయి. "ముప్పయి కోట్ల ప్రజల రాంభజన, పంజర బంధమైనారు రాంభజన...." అంటూ దుగ్గిరాల వారు జాతీయోద్యమ కవిత్వాన్ని రచించి సమకాలీన ప్రజల చైతన్యానికి ప్రత్యక్షంగా కారకులయ్యారు.

గుర్రంజాషువా గాంధీని భార్యాబిడ్డలున్న ప్రత్యక్ష దైవంగా కీర్తించాడు. కనుపర్తి వరలక్ష్మమ్మ, సుబ్రహ్మణ్య భాగవతులు గాంధీపై దండకాలు రచించారు. దాదాపు ఇరవైమంది దాకా గాంధీ శతకాలు రచించారు. ఆనాటి నిజాం సంస్థానానికి చెందిన రత్నమ్మ దేశాయ్ అనే కవయిత్రి గాంధీజీపై మంగళహారతి రచించారు. మొత్తం మీద గాంధీ యుగంలోనే ఎక్కువ సంఖ్యలో జాతీయోద్యమ, దేశభక్తి గేయాలు వచ్చాయి. ఈ సాహిత్యానికి ప్రేరకుడు గాంధీ కావడం గమనార్హం.

మంగిపూడి పురుషోత్తమ శర్మ గారు "పాలి పాలీ; బలిబలీ" అను పాటలో "మాబేధభావములు మంట కలిపేశాము మమ్ముమన్నింపుమమ్మా! మాతల్లి మమ్మా దరింపవమ్మా" అంటూ స్వరాజ్య దేవతను ప్రార్థించాడు.

మాతృభూమిని దాస్యశృంఖలాల నుండి విముక్తి చేయించాలని ఎందరో తహతహలాడారు. దేశం కోసం ఆత్మార్పణ గావించుకున్నారు. తెలుగు కవులు ఆ పవిత్ర యజ్ఞంలో పాలుపంచుకొన్నారు. తమ కలాల్ని తుపాకీ లుగా చేసుకొని ప్రబోధ గీతాల్ని తూటాలుగా ఆంగ్లేయు



Scanned with OKEN Scanner

లపై పైకి వదిలారు. ఎందరో కవులు జాతీయోద్యమ కవితారథ సారథులై ఎన్నో కావ్యాలు, గేయాలు, రచించి ప్రసిద్ధి పొందారు, కొంతమంది కవుల కొన్ని గీతాలు మాత్రమే, వెలుగులోకి వచ్చాయి. ఎందరో కవులు అజ్ఞాతంగా ఉండిపోయారు. మొత్తం మీద జాతీయోద్యమ కవిత్వంలో "నాయకస్తుతి, నాయకస్మృతి, ప్రాచీన వైభవ సంస్మరణం, జాతీయోద్యమం పట్ల ప్రజల్ని, ఆకర్షితుల్ని జేసేలా ప్రచార గీతాలు రాయడం, భరతమాతస్తుతి", వంటి అంశాల మీద మాత్రమే గాకుండా గ్రంధాలయోద్యమం, అక్షరాస్యత, మద్యపాన నిషేదం, మహిళాభ్యుదయం, హరిజనోద్యమం పట్ల కూడా కవులు పద్యాలు, గేయాలు రచించి ప్రజలలో చైతన్యానికి కారకులయ్యారు.

జాతీయోద్యమ కవిత్వంలో భాగంగా ఎంతోమంది కవులు పద్యకావ్యాలు రచించారు. వారిలో బలిజేపల్లి లక్ష్మీకాంతం రచించిన "స్వరాజ్య రథము, స్వరాజ్య సమస్య" కొండపర్తి వీరభద్రాచార్యులు "భారత దర్పణము" దుగ్గి రామ్మూర్తి "స్వాతంత్ర్య ప్రదర్శనం" భానుమూర్తి "భారతి ప్రదర్శనం" దుర్భాక రాజశేఖర శతావధాని "రాణా ప్రతాప్ సింహ చరిత్ర" గడియారం వేంకట శేష శాస్త్రి "శివ భారతం" వంటి కావ్యాలు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి.

ఆంధ్రోద్యమ కవిత్వం కూడా జాతీయోద్యమ కవిత్వంలో భాగమైంది రాయప్రోలు, విశ్వనాథ, తుమ్మల, ఏటుకూరి వెంకట నరసయ్య, పుట్టపర్తి, ఆంధ్రుల గత వైభవాన్ని చాటుతూ ఆంధ్రాభిమానాన్ని ప్రబోధించారు. హంపీ క్షేత్రం, రామచంద్రుని హంపీ యాత్ర, ద్రాక్షారామం, పెనుగొండ లక్ష్మి వంటి పద్య కావ్యాలు పేర్కొనదగినవి.

జాతీయోద్యమ కవిత్వం 1947 ఆగష్టు 15తో ఆగిపోలేదు. అటు తర్వాత కూడా అట్లాగే సాగింది. అయితే అప్పటికీ అటు తర్వాత కాలానికీ సంకల్పాల్లో తేడా లున్నాయి. జాతీయోద్యమ కాలంనాటి కవుల లక్ష్యం స్వాతంత్ర్య సముపార్జన ప్రధాన లక్ష్యమైతే, స్వాతంత్ర్యానంతరం నాటి జాతీయోద్యమ కవిత స్వాతంత్ర్య ఫలాలను కాపాడు కొనే ప్రయత్నం, ఆ ఫలాల్ని అందరికీ అందివ్వాలనే తపనను ప్రదర్శించారు. ప్రాచీన తెలుగు కవితా ప్రక్రియలైన పాట, పద్యం జాతీయ కవిత్వోద్యమంలో ప్రజల్ని చైతన్య పరచడానికి కవులకు గొప్ప సాధనాలుగా పనికొచ్చాయని చెప్పవచ్చు.

**ఆధార గ్రంధాలు :**

1. తెలుగు సాహిత్య చరిత్ర - డా॥ ద్వా.నా.శాస్త్రి
2. తెలుగు సాహిత్య సమీక్ష - ఆచార్య జి.నాగయ్య (రెండవ సంపుటం)
3. జాతీయోద్యమ కవిత్వం - మద్దూరి సుబ్బారావు
4. తెలుగు సాహిత్య చరిత్ర - ప్రొ॥ వెలమల సిమ్మన్న
5. తెలుగు జాతీయోద్యమ దేశభక్తి - డా॥ కొయ్యా శ్రీనివాసులు సాహిత్యం - సమకాలీనత (భావవీణ - ఆగష్టు 2020)
6. ఆధునికాంధ్రకవిత్వం - సంప్రదాయాలు, ప్రయోగాలు - ఆచార్య డా॥సి.నారాయణ రెడ్డి

❖❖❖



Scanned with OKEN Scanner

# శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం

అనంతపురము - 515 003, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary Culture & Language Studies

Vol. 19 - Issue. 4 - Spl. Edition - April 2022 - ISSN No. : 2456-4702

# ఆదర్శ సమాజ నిర్మాణంలో వ్యక్తులు, వ్యవస్థలు మరియు సాహిత్యం ప్రాధాన్యం

## The Predominance of Individuals, Systems, and Literature in the Construction of an Ideal Society

అంతర్జాల జాతీయ సదస్సు

తేది : 29 & 30 ఏప్రిల్ 2022

నిర్వహణ :

సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ

CENTRE FOR STUDY OF SOCIAL EXCLUSION AND INCLUSIVE POLICY (CSSEIP)

BHAVAVEENA Spl. Issue
Vol. 19, Issue. 4, April 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


1. ఆదర్శ సమాజ నిర్మాణంలో సాహిత్యం పాత్ర - డా॥ వెల్దండి శ్రీధర్ 28
2. ఆధునిక సమాజ నిర్మాణం - గురజాడ సాహిత్య కృషి - డా॥ జిన్నే యోగీశ్వరరాయుడు 32
3. ఆదర్శ సమాజ నిర్మాణం - నీతి కథల పాత్ర - డా॥ బొకెట్టి లత 35
4. స్త్రీవాద కవిత్వం - సాంఘిక చైతన్యం - డా॥ కొయ్యా శ్రీనివాసులు 38
5. ఆదర్శ సమాజ నిర్మాణంలో ఎ.ఎ. నాగేంద్ర కవిత్వం - డా॥ బత్తుల అశోక్ కుమార్ 42
6. రాచపాళెం గారి రెండు ప్రపంచాలు కావ్యం - సామాజిక సంస్కరణ - డా॥ ఎ. ఎ. నాగేంద్ర 47
7. ఆదర్శ సమాజ నిర్మాణంలో జాతీయతా భావస్ఫోరక సాహిత్యం - కప్పల శ్రీరాములు 51
8. పల్లెటి నాటకాలు - మత సామరస్యం - డా॥ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి 55
9. ఆదర్శ సమాజ నిర్మాణంలో కవులు రచయితల పాత్రికేయుల పాత్ర - ప్రత్తిపాటి సుభాషిణి 59
10. ఎం.వి.ఆర్. శంకరారావు వ్యాస సంపుటి - సామాజిక పరిశీలన - యస్. గంగాధర రెడ్డి 62
11. నీలవేణి కథల సంపుటి - సామాజిక అంశాలు - డా॥ సింగర వాణి 65
12. ఆంధ్ర మహాభారతం - సామాజిక శ్రేయస్సు - వంకం భాస్కర్ 7
13. ఆదర్శ సమాజ నిర్మాణంలో సాహిత్యపు పాత్ర - డా॥ నేమాని శారద 7
14. ఆదర్శ సమాజ నిర్మాణంలో భాగంగా-భారతదేశం జానపద కళకి పుట్టినిల్లు - డా॥ కరివెంది మమత 7
15. ఆదర్శ సమాజ నిర్మాణంలో కవి, రచయిత మరియు అష్టావధాని "పద్మశ్రీ" డాక్టర్ ఆశావాది ప్రకాశరావు గారి కృషి - డా॥ ఆశావాది సుధామ వంశీ & - ఆశావాది శశాంకమౌళి 8
16. ఆదర్శ సమాజ నిర్మాణం స్త్రీ వాద కథ - డా॥ యు. ఝాన్సీ 8
17. ఆదర్శ సమాజ నిర్మాణం - ఆధునిక తెలుగు కవిత్వం పాత్ర - పల్లా కృష్ణ 9
18. ఆదర్శ దళిత సమాజ నిర్మాణంలో "మాదిగోడు" కథా రచయిత నాగప్పగారి సుందరరాజు కృషి - డా॥ బీమనేని శివసాయి ప్రసాద్
19. డా॥ పతికి రమేష్ నారాయణ 'ఎర్రని ఆకాశం'-ఆదర్శ సమాజ నిర్మాణ భావనలు - కనుమల మునిస్వామి
20. విద్వాన్ దొప్ప వీరభద్రప్ప "బాలసాహిత్యం" - ఆదర్శ సమాజం - జనినేని శ్రీనివాసులు
21. ప్రపంచానికే ఆదర్శం భారతదేశ ఆతిథ్యం - కె.హరీష్ కుమార్
22. ఆదర్శ సమాజ నిర్మాణంలో 'రక్తస్పర్శ' కవుల కవిత్వానుశీలన - భూక్యా కాశీరామ్
23. ఆదర్శ సమాజ నిర్మాణంలో దేవులపల్లి కృష్ణమూర్తి - పరిశీలన - జాగర్ల మహేందర్

# స్త్రీవాద కవిత్వం - సాంఘిక చైతన్యం

- డా॥ కొయ్యా శ్రీనివాసులు, తెలుగు విభాగాధిపతి, యస్.టి.యస్.యన్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల [illegible]

'ఫెమినిజం' అనే ఇంగ్లీషు పదం 'స్త్రీవాదం' అనే తెలుగు పదంగా అనువదించుకొని వాడుతున్నాము. మానవ సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు పురుషుల కంటే తక్కువ సాంఘిక స్థితిలో ఉండటాన్ని ప్రశ్నిస్తూ వాళ్ళ అభ్యుదయాన్ని, విముక్తిని వాంఛిస్తూ వచ్చిన స్త్రీవాద భావన పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్థానికి ఉద్యమ రూపాన్ని తీసుకొని విస్తరించింది. తెలుగు సాహిత్యంలో స్త్రీవాద ధోరణి 1980వ దశకం నుండి ప్రారంభమైందని చెప్పవచ్చు. అంతకుముందు కందుకూరి వీరేశలింగం తెలుగు సాహిత్యంలో స్త్రీ జనోద్ధరణకు అకుంఠిత దీక్షతో స్త్రీల అభివృద్ధి కొరకు పత్రికలు స్థాపించి, స్త్రీ విద్య ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. వితంతు పునర్వివాహం, బాల్య వివాహాలు మొ॥ విషయాలపై ధ్వజమెత్తి, స్త్రీల కోసం వీరు చేసిన సేవ అవిరళ సార్థకమైంది.

రాయప్రోలు, గురజాడ అప్పారావు, చలం కట్టమంచి రామలింగారెడ్డి మొ॥ కవులు తమ సాహిత్యంలో గౌరవనీయ స్థానం కల్పించారు. శ్రీశ్రీ, నారాయణ బాబు, తిలక్, దాశరథి, పట్టాభి మొ॥ అభ్యుదయ కవులు తమ అభ్యుదయ కవిత్వంలో స్త్రీల సమస్యలు ప్రతిబింబించే విధంగా కవిత్వం రచించారు.

1960-1970దశకంలో రచయిత్రులు, కవయిత్రులు అనేకమైన రచనలు చేశారు. వర్ణాంతర వివాహాలు, ప్రేమ పెళ్లిళ్లు, చదువు, (అచంట శారదాదేవి, అబ్బూరి ఛాయాదేవి, డా॥ పి.శ్రీదేవి, వాసిరెడ్డి సీతాదేవి) సంస్కారం వంటి ఇతివృత్తాలతో నవలలు, కథలు వ్రాశారు. వరకట్న సమస్యలు, కుటుంబాల్లో స్త్రీల కష్టాలు, అత్తాకోడళ్ళ ఆరాట, పోరాటాలు అన్నీ కథావస్తువులైనాయి. ఇన్ని అంశాలు స్పృశించినా గానీ స్త్రీ స్వేచ్ఛ, ఆర్థిక సమస్యలు, అసమానతలు, అణచివేతలు వంటివి రచనల్లో ఎక్కువ రాలేదు. ముప్పాళ్ళ రంగనాయకమ్మ 1978లో 'జానకి విముక్తి' నవల రచించారు. స్త్రీ స్వేచ్ఛ [illegible] ఇందులో చిత్రించారు. ఎప్పుడో 1903 [illegible] బండారు అచ్చమాంబ 'అబలా సచ్చరిత్ర [illegible] రచించారు. అందులో స్త్రీల కష్టాలు, స్వేచ్ఛ [illegible] పురుషాధిక్యత, స్త్రీల బాధల గురించి [illegible]

తెలుగులో 1980వ దశకం నుండి స్త్రీ [illegible] కనిపిస్తుంది. స్త్రీవాద ధోరణి కనిపిస్తుం[illegible] సాహిత్యం, పుట్టుక గురించి పి.మృణాళిని గారు [illegible] నిర్దేశం చేసారు. "పితృస్వామ్య వ్యవస్థకు [illegible] మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని గుర్తించే [illegible] క్రమంలో స్త్రీవాద సాహిత్యం పుట్టింది" అను [illegible] సూత్రాన్ని అనుసరించి తెలుగులో వచ్చి[illegible] సాహిత్యంలో అధికభాగం కవిత్వ ప్రక్రియ చేరుతుంది.

తెలుగులో తొలిస్త్రీవాద కవయిత్రిగా రేవతి [illegible] గుర్తింపు పొందారు. ఈమె 1979-1981ల మధ్య [illegible] పలు కవిత్వాన్ని రచించి, చిన్న వయసులోనే [illegible]దారు. ఆమె కవితలు "శిలాలోలిత" అనే పేరుతో [illegible] సంకలనం వెలువడింది. ఈ సంకలనానికి [illegible] సంవత్సరపు ప్రతిష్ఠాత్మక "ఫ్రీవర్స్ ఫ్రంట్ [illegible] వ్యాసాన్ని రచించారు. చేకూరి రామారావు [illegible] కవితలపై తన ప్రశంసాత్మక అభిప్రాయాన్ని [illegible]ఇంచారు. "శిలాంతరోల్లిత రేవతీ దేవి" పేరుతో [illegible]చింది. అనుభవాల సాంద్రత తాత్త్విక చిం[illegible] తనసావరించి ఉన్న ప్రపంచంతో సంబంధం [illegible] కవిత్వంలో ఉన్నాయని "చేరా" వ్యాఖ్యానించారు. [illegible] సం॥లో ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురితమైన "[illegible] పాటు (సావిత్రి రచన) కవిత ఎంతోమందిని ఆకట్టు[illegible] "ఆఫీసులో మొగుడున్నాడు, అవసరమొచ్చినా [illegible] ఉన్నదని అన్నయ్య అన్నప్పుడే అనుమానమేసిం[illegible]

# శ్రీశ్రీ కళావేదిక

అనంతపురము - 515 003, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 19 - Issue. 5 - Spl. Edition - May 2022 - ISSN No. : 2456-4702


# మహాకవి శ్రీశ్రీ జీవితం - సాహిత్యం



జాతీయ సదస్సు

తేది : 9 & 10 మే 2022


నిర్వహణ :

శ్రీశ్రీ కళావేదిక

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం శాఖ

అనంతపురం -515 003.

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీశ్రీ 'అనంతం' చరిత్రాత్మక స్వీయచరిత్ర | - డా. నందమూరి లక్ష్మీపార్వతి | 24 |
| 2. | 20వ శతాబ్దపు మహాకవి - శ్రీశ్రీ | - ఆచార్య ఎం.రామనాథం నాయుడు | 27 |
| 3. | శ్రీశ్రీ 'మహాప్రస్థానం'లో వ్యక్తపరచిన అభ్యుదయ భావనలు మహాప్రస్థానంలో అభ్యుదయ భావాలు | - డా॥ కొయ్యా శ్రీనివాసులు | 31 |
| 4. | కష్టజీవుల కవి - శ్రీశ్రీ | - డా. ఎ. ఎ. నాగేంద్ర | 36 |
| 5. | అభ్యుదయ గీతం - శ్రీశ్రీ జయభేరి | - డా. జి. పార్వతి | 39 |
| 6. | శ్రీశ్రీ కవితా ప్రస్థానం | - డా. వి. శ్రీదేవి | 41 |
| 7. | శ్రీశ్రీమహాప్రస్థానం - మహాప్రస్థానం గేయ ప్రాధాన్యం | - డా. పి. పి. లక్ష్మీ ప్రసూన | 45 |
| 8. | శ్రీశ్రీ కవిత్వం - మానవతావాదం | - గజ్జెల ప్రమీల | 48 |
| 9. | అభ్యుదయ కవిత్వ ఉద్యమ రథసారథి - శ్రీశ్రీ | - డా. జెట్టి యోగీశ్వరనాయుడు | 52 |
| 10. | శ్రీ శ్రీ మహా ప్రస్థానం - సామాజిక చిత్రణ | - డా. ఇ. వాసు | 55 |
| 11. | మహా ప్రస్థానం - ఒక పరిశీలన | - డా. బి. వెంకటయ్య | 58 |
| 12. | మహాప్రస్థానం - శ్రీశ్రీలోని సంప్రదాయ వాసనలు | - మడకశిర రాజేశ్వరి | 60 |
| 13. | శ్రీ శ్రీ కంద పద్య రచనా చమత్కృతి | - డా. రాంభట్ల వేంకటరాయ శర్మ | 64 |
| 14. | మరోప్రపంచాన్ని కలగన్న శ్రీశ్రీ మహాప్రస్థానం | - డా. పల్లా కృష్ణ | 70 |
| 15. | శ్రీ శ్రీ ప్రతిజ్ఞ - అభ్యుదయ దృక్పథం | - డా. బూర్జుల స్వరూప & - డా. జి. తిరుపతయ్య | 74 |
| 16. | శ్రీశ్రీ 'మహాప్రస్థానం' - అభ్యుదయ దృష్టి | - జి. యమున రాణి | 77 |
| 17. | "శ్రీ శ్రీ కవిత్వంలో సామాజిక చైతన్యం" | - డా. ఎం. హమీదబేగం | 82 |
| 18. | శ్రామిక జీవన గీతం - శ్రీశ్రీ 'ప్రతిజ్ఞ' | - ఎస్. శశికళ | 85 |
| 19. | శ్రీశ్రీ మహా ప్రస్థానం - సామాజిక దృక్పథం | - డా. పలివెల చిరంజీవిరావు | 89 |
| 20. | శ్రామిక చైతన్యమే శ్రీశ్రీ 'మహాప్రస్థానం' | - భూక్యా కాశీరామ్ | 93 |
| 21. | శ్రీశ్రీ సందేశం | - పాతురాజు దుర్గాదేవి | 97 |
| 22. | సరోజాశ్రీశ్రీ జ్ఞాపకాలు - శ్రీశ్రీ సాహిత్య ప్రస్థానం | - డా. బి. భీమమ్మ | 100 |
| 23. | శ్రీశ్రీ 'అనంతం' | - శ్రీ 'పేరి | 105 |
| 24. | శ్రీ శ్రీ సాహిత్యంలో మహాప్రస్థానం | - వేమూరి కమలాకర్ సుజాత | 111 |
| 25. | శ్రీశ్రీ - ప్రయోగశీలత | - డా. నల్లపనేని విజయలక్ష్మి | 115 |

BHAVAVEENA Spl. Issue
Vol. 19, Issue. 5, May 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# శ్రీశ్రీ 'మహాప్రస్థానం'లో వ్యక్తపరచిన అభ్యుదయ భావనలు
# మహాప్రస్థానంలో అభ్యుదయ భావాలు

- డా. కొయ్యా శ్రీనివాసులు, తెలుగు విభాగాధిపతి, యస్.టి.యస్.యన్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కదిరి.

శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం 1950 సంవత్సరంలో పుస్తక రూపంగా వెలువడింది. ఇది 41 కవితా ఖండికల సంకలనం. మహాప్రస్థానంలోని కవితా ఖండికలను 1933 నుండి 1947 సంవత్సరాల మధ్యకాలంలో శ్రీశ్రీ రచించారు. శ్రీశ్రీ మహాప్రస్థానంతో పాటు ఖడ్గసృష్టి, చరమ రాత్రి, చతురస్రం, మూడు యాభైలు, మరో ప్రస్థానం, వారం వారం, సిరిసిరి మువ్వ, శతకం, ప్రాసక్రీడలు, లిమ రిక్కులు (సిప్రాలి), అనంతం, మరో ప్రపంచం (రేడియో నాటికల సంపుటి) మొదలైన రచనలు చేశారు. శ్రీశ్రీ రచనల్లో కథలు, నాటికలున్నాయి, సినిమా పాటలున్నాయి, పద్యాలున్నాయి, వచన గీతాలున్నాయి, వ్యాసాలున్నాయి.

శ్రీశ్రీ రచనలన్నీ ఒక ఎత్తైతే మహాప్రస్థానం ఒకటి మరొక ఎత్తు. తెలుగు సాహిత్యంలో కవిత్రయ భారతం, గోనబుద్ధారెడ్డి రంగనాథరామాయణం, శ్రీనాథుని శృంగార నైషధం, పోతన మహా భాగవతం, అన్నమయ్య పద కవితలు, పెద్దన మనుచరిత్ర, భట్టుమూర్తి వసుచరిత్ర, గురజాడ కన్యాశుల్కం, వేమన ఆటవెలదులు, ఉన్నవ వారి మాలపల్లికి ఎంతస్థానం ఉందో తెలుగు సాహిత్యంలో శ్రీశ్రీ మహాప్రస్థానానికి అంతే స్థానం ఉంది.

మహా ప్రస్థానం తెలుగు సాహిత్యంలో అభ్యుదయ కవితా ప్రస్థానానికి తొలి దివిటీగా, సంప్రభాత గానంగా ప్రసిద్ధికెక్కిందని చెప్పవచ్చు. మహాప్రస్థానంలో మొదటి కవిత 'మహాప్రస్థానం'. ప్రస్థానం అంటే ప్రయాణం. మహాప్రస్థానం అంటే గొప్ప ప్రయాణం. గొప్పమార్పును తెచ్చిన ఆ మరోప్రపంచానికి వెళ్ళాలంటే సాధారణ ప్రయాణం సరిపోదని మహాప్రస్థానం చేయాలని శ్రీశ్రీ భావించారు.

మరో ప్రపంచం
మరో ప్రపంచం
మరో ప్రపంచం పిలిచింది
పదండి ముందుకు
పదండి త్రోసుకు
పోదాం, పోదాం పైపైకి!

ఇక్కడ మరోప్రపంచం అంటే సామ్యవాద వ్యవస్థ. పదండి త్రోసుకు పోదాం అనడంలో సమయం వృథా కాకుండా పరుగెత్తి నడవాలని శ్రీశ్రీ శ్రామిక వర్గాలలో ఉత్సాహాన్ని, ఆవేశాన్ని రగుల్కొలిపాడు.

శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం అభ్యుదయ భావనలకు పాఠ్యగ్రంథం వంటిది. శ్రామికులను బూర్జువా వర్గం పై పట్టుదలతో, పగతో, ప్రతీకారంతో తిరగబడమని శ్రీశ్రీ ఇలా ఉద్బోధిస్తారు.

త్రాచుల వలెనూ
రేచుల వలెనూ
ధనంజయునిలా సాగండి
కనబడలేదా మరోప్రపంచపు
అగ్ని కిరీటపు ధగధగలు
ఎర్రబావుటా నిగనిగలు
హోమజ్వాలల భుగభుగలు

ఓ శ్రామికులారా! మీరు త్రాచులవలె, రేచు కుక్కల వలె, ధనంజయుని వలె ముందుకు సాగండి. శ్రమ సంపదను దోచుకునే బూర్జువాలపై పగబూని, పాముల

వలె కాటువేయాలని, రేచుకుక్కల్లా వెంటబడి తరమాలని ఉద్బోధ చేశారు.

శ్రీశ్రీ మహాప్రస్థానం సంకలనంలో మొదటి కవిత 'మహాప్రస్థానం' అయినా ముందుగా రచించిన కవిత 'జయభేరి' (1933). కొత్త ఛందస్సుతో సరికొత్త వస్తువులో 'నేను సైతం ప్రపంచాగ్నికి, సమిధనొక్కటి ఆహుతిచ్చాను' అని ప్రారంభమయ్యే ఈ ఖండిక వాడుక భాషకు దగ్గరగా ముత్యాలసరం ఛందస్సులో రాయబడింది. అభ్యుదయ కవిత్వమునకు నూతన కవాటములు తెరచిన మొదటి గేయము జయభేరి.

నేను సైతం
ప్రపంచాబ్జపు
తెల్లరేకై పల్లవిస్తాను
నేను సైతం
విశ్వ వీణకు
తంత్రినై మూర్ఛనలు పోతాను
నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను

"ఇక్కడ నేను శ్రీశ్రీ కాదు. శ్రీశ్రీ కంఠంతో పలుకుతున్న శ్రామికుడు ప్రపంచాభ్యుదయం కోసం అతడెన్నో త్యాగాలు చేశాడు. ఎంతో కృషి చేశాడు గతంలో. నేను సైతం అనే నుడికారం అనవజాతి చరిత్రలో పేరుకు కూడా నోచుకుని ఒక సామాన్యుడికి ప్రాముఖ్యం కలిగిస్తోంది. తరతరాల నుండి ఇతడికి చరిత్రలో గుర్తింపు లేదు. ఇప్పుడితడు తిరగబడి తన ప్రాముఖ్యం గుర్తించ వలసిందిగా ఘోషిస్తున్నాడు" అన్న మిరియాల రామకృష్ణ వ్యాఖ్యానం ఎంతో సముచితంగా ఉంది.

మహాప్రస్థానంలో చాలామందిని ఆకర్షించిన కవితా ఖండికలలో జగన్నాథుని రథచక్రాలు, దేశ చరిత్రలు, అద్వైతం, ప్రతిజ్ఞ, బుక్కులు, భిక్షువర్షీయసి.

తెలుగుసాహిత్యంలో మహాకవి శ్రీశ్రీకి విశిష్టమైన స్థానము ఉంది. ఆకాశపు దారులంట హడావిడిగా వెళ్ళిపోయే జగన్నాథ రథచక్రాలను, భూమార్గం వైపు మళ్ళించి, శ్రామిక వర్గానికి కవిత్వ పట్టం కట్టించిన కవి శ్రీశ్రీ. శ్రీశ్రీ తెలుగు సాహిత్యంలో వర్గ దృక్పథానికి ద్వారం తెరచి, అభ్యుదయ కవిత్వానికి అభ్యుదయమ్యాడు. జగన్నాథుని రథచక్రాలు'లో పీడిత మానవులకు ధైర్యాన్నిస్తూ సాగిన ఈ కవితలో

"పతితులార
భ్రష్టులారా
దగా పడిన తమ్ములారా
మీ కోసం కలం పట్టి
ఆకాశపు దారులంట
హడావుడిగా వెళిపోయే
అరుచుకుంటూ వెళిపోయే
జగన్నాథుని రథచక్రాల్
రథచక్రాల్
రథచక్ర ప్రళయ ఘోష
భూమార్గం పట్టిస్తాను
భూకంపం పుట్టిస్తాను"

సామ్యవాద సిద్ధాంత ప్రతిపాదనను ఈ ఖండికలో వ్యక్తం చేస్తూ 'ఈ స్వప్నం నిజమవుతుంది, ఈ స్వర్గం ఋజువవుతుంది' అంటూ భవిష్యద్దర్శనం చేస్తూ 'ఈ లోకం మీదేనండి, ఈ రాజ్యం మీదేలండి' అని శ్రామికునికి రాజ్యాభిషేకం చేస్తారు.

సామాన్య ప్రజల్ని గూర్చి పట్టించుకున్న సాహిత్యాన్ని అభ్యుదయ సాహిత్యం అంటాం. శ్రీశ్రీ 'అభ్యుదయం' కవితలో అభ్యుదయం పదానికి కొత్త అర్థాన్ని చెప్పారు.

నేడే
ఈనాడే
జగమంతా బలి పశర్ది
నరజాతికి పరివర్తన
నవజీవన శుభసమయం- అభ్యుదయం"

సామాన్యుల్ని పట్టించుకోకపోతే సాహిత్యం వ్యర్థం అని చెబుతుంది అభ్యుదయ సాహిత్యం. జాగృతం చేసి ప్రజల

కష్టాన్ని పట్టించుకున్న సాహిత్యం అభ్యుదయ సాహిత్యం. శ్రీశ్రీది అభ్యుదయ వైఖరి కనుకనే మహాప్రస్థానం అభ్యుదయ దృష్టినే కలిగి ఉంది.

'దేశ చరిత్రలు' అను ఖండికలో చరిత్రను శ్రీశ్రీ కొత్త కోణములో విశ్లేషించారు. 'గడిచిన చరిత్ర అంతా వర్గ పోరాటాల చరిత్ర' అన్న కారల్ మార్క్స్ భావానికి కవితాత్మక రసాభివ్యక్తీకరణే 'దేశ చరిత్రలు' గేయము. చారిత్రక భౌతికవాద సారాన్ని, సరళంగా సామాన్య పాఠకునికి హృదయాన్ని ఆకట్టుకునే విధంగా శ్రీశ్రీ రచించారు. శిల్పరీత్యా ఈ గేయం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రశ్నల పరంపరను సంధించి, సమాధానాలు నిర్ధారించే పద్ధతిని కవి ఇందులో పాటించారు.

"ఏ దేశ చరిత్ర చూసినా
ఏమున్నది గర్వకారణం
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వం" అనాదిగా చరిత్రలో కనబడుచున్న అన్యాయాన్ని, మోసాలను తీరని వ్యధతో వ్యక్తపరిచారు. ఏ దేశచరిత్ర చూసినాగర్వకారణం ఏమీ కనబడదు. నరజాతులు సమస్త చరిత్రలోనూ పీడించడంలోనే ఆసక్తి కనబడుతుంది.

"చిరకాలం జరిగిన మోసం
బలవంతులు దొర్జన్యాలూ
ధనవంతుల పన్నాగాలూ
ఇంకానా!, ఇకపై చెల్లవు
"ఒక వ్యక్తిని మరోకవ్యక్తి
ఒక జాతిని వేరొక జాతి
పీడించే సాంఘిక ధర్మం
ఇంకానా! ఇకపై సాగదు"

ఒకడిని మరొకడు, ఒకజాతిని మరో జాతి పీడించే సాంఘిక ధర్మం ఇంక ముందు సాగదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. అంతేగాకుండా

"నైలునదీ నాగరికతలో
సామాన్యుని జీవనమెట్టిది
తాజ్‌మహల్ నిర్మాణానికి
రాళ్ళెత్తిన కూలీలెవ్వరు?
సామ్రాజ్యపు దండయాత్రలో
సామాన్యుల సాహసమెట్టిది
ప్రభువెక్కిన పల్లకి కాదోయ్
అది మోసిన బోయీలెవ్వరు?

అంటూ చరిత్రకు కొత్త భాష్యమును కూడా చెప్పినారు. నైలునదీ నాగరికతలో సామాన్యుని జీవన విధానాన్ని గూర్చి, తాజ్‌మహల్ నిర్మాణంలో పాల్గొన్న కూలీల గూర్చి చరిత్రలో రాయబడాలి. ప్రభువుల దండయాత్రలో పాల్గొన్న సామాన్య సిపాయిల సాహసగాథలు చరిత్ర కెక్కాలి.

ప్రభువుల పల్లకి మోసిన బోయీల శ్రమగాథలు చరిత్రలో లిఖింపబడాలని అదే నిజమైన చరిత్రని 'దేశ చరిత్రలు'లో శ్రీశ్రీ నిర్వచించారు. మానవజాతి చరిత్ర అంతా వర్గ సంఘర్షణ ఫలితమేయని సిద్ధాంత సారము. అందుకే శ్రీశ్రీ 'పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టింది' అని మార్క్సిస్టు దృక్పథాన్ని కవిత్వీకరించారు. అందుకే మార్క్సిస్టు సిద్ధాంత సారానికి, గతి తార్కిక భౌతిక వాదానికి నిలువుటద్దం 'దేశ చరిత్రలు' కవితాఖండిక అని విమర్శకుల భావన.

పేదల మీద, పీడితుల మీద జాలిని మాత్రమే కలిగించే నిరాశ వాద కవిత్వం కాదు శ్రీశ్రీది. శ్రీశ్రీ మహాప్రస్థానంలో జాలు వార్చిన కవితా ఖండికలు అన్నీ దయనీయ స్థితిలో ఉన్న పేదల కోసం విప్లవ పంథాలో నడుం కట్టమని మేధావి వర్గాన్ని, మధ్యతరగతి విద్యావంతుల్ని ఉత్తేజపరుస్తుంది. "కనబడలేదా మరోప్రపంచపు కణకణ మండే త్రేతాగ్ని" అని ప్రశ్నించిన శ్రీశ్రీ "ఎముకలు క్రుళ్ళిన వయస్సు మళ్ళిన సోమరులారా చావండి" అని దూషించి "నెత్తురు మండే శక్తులు నిండే సైనికులారా రారండి" అని ఆహ్వానించారు. "పదండి ముందుకు పదండి త్రోసుకు పోదాం పైపైకి" అంటూ సైనిక

సంగ్రామం సంగ్రామం
మాయంటావా? ఏయ్
ఏమంటావు" అని హెచ్చరిక చేస్తారు శ్రీశ్రీ.

దేశీయత, జాతీయతా పరిధులను దాటి అంతర్జాతీయ దృక్పథాన్ని అలవర్చుకున్నారు శ్రీశ్రీ. కారల్ మార్క్స్ మాటలు అయిన "ప్రొలిటేరియట్ హేవ్ నో నేషన్" స్ఫూర్తితో అనాటి ప్రపంచానికంతటికీ తొలి విజయంగా ఆశాకిరణంగా మెరిసిన రష్యా, రెండో ప్రపంచ యుద్ధంలో రష్యా విజయాలను కీర్తిస్తూ 'గర్జించు రష్యా' అన్న కవితలో ఇలా పలికారు.

"ప్రపంచం పరిపక్వంగా ఉంది
కోటి గొంతులు నిన్ను కోరి రమ్మన్నాయి
కోటి చేతులు నిన్ను కౌగిలిస్తున్నాయి"

అని ప్రపంచ కార్మికుల, కర్షకుల, బాధితుల, పీడితుల తరపున రష్యాకు ఆహ్వానం పలికారు. ఈ అంతర్జాతీయ దృక్పథంతోనే

"చీనాలో రిక్షావాలా
చెక్‌దేశపు గని పనిమనిషి
ఐర్లాండున ఓడ కళాసీ
అణగారిన అర్బులందరూ
హాటెంటాట్, జూలూ, నీగ్రో
ఖండాంతర నానాజాతులు
చారిత్రక యథార్థ తత్త్వం
చాటిస్తారొక గొంతుకతో"

అని ప్రకటించి విశాల విశ్వవేదికపై తన అభ్యుదయ భావజాలాన్ని ప్రకటించారు. మొత్తం మీద శ్రీశ్రీ తన మహాప్రస్థానంలో స్వల్ప మనస్తత్వం పై నిరసనగా గళం వినిపిస్తూ, అణగారిన ప్రజల పట్ల అవగాహన కలిగిస్తూ, గతితార్కిక భౌతిక వాదాన్ని పలికిస్తూ, ప్రగతి నిరోధక మనస్తత్వంపై తిరుగుబాటునూ ప్రకటిస్తూ అంతర్జాతీయ దృక్పథంతో పతితులకోసం కవిత్వం రచన చేశారని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1. మహాప్రస్థానం - శ్రీశ్రీ (విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్)
2. తెలుగు సాహిత్య సమీక్ష - డా॥ జి. నాగయ్య (రెండవ సంపుటం)
3. తెలుగు సాహిత్య చరిత్ర - డా॥ ద్వానా శాస్త్రి
4. తెలుగు సాహిత్య చరిత్ర - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న
5. శ్రీశ్రీ - వికీపీడియా

❖❖❖

BHAVAVEENA
Vol. 19, Issue. 2(1), February 2022
ISSN No. : 2456-4702 • RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# కథానిక లక్షణాల ఛట్రంలో 'సావుకూడు' కథానిక - ఒక విశ్లేషణ

- డా॥. కొయ్యా శ్రీనివాసులు, తెలుగు విభాగాధిపతి, యస్.టి.యస్.యన్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కదిరి.

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులో అనేక నూతన సాహిత్య ప్రక్రియలు వెలువడ్డాయి. ఆ విధంగా వెలువడిన నూతన ప్రక్రియల్లో ఒకటి కథానిక ఆధునిక కాలంలో క్రీ.శ.1850 ప్రాంతం నుండి తెలుగు సాహిత్యంలో వచనములో కథాసాహిత్యం ప్రారంభమవుతుంది. పరవస్తు చిన్నయసూరి, కందుకూరి వీరేశలింగం, రఘువతి వెంకటరత్నం నాయుడు, వేదం వేంకటరాయశాస్త్రి మొ॥వారు సంస్కృత సాహిత్యం నుండి అనేక కథలను అనువదించారు, అనుకరించారు. సంపూర్ణ ఆధునిక కథానిక లక్షణాలు కలిగిన రచన 1910 నుండే ప్రారంభమైందని చెప్పవచ్చు. గురజాడ 'దిద్దుబాటు' కథానిక మొదలుకుని తెలుగు సాహిత్యంలో ఈనాటి దాకా కొన్నివేల కథానికలు వచ్చాయి. ఇవి అన్నీ అనంత వైవిధ్యంతో కూడుకున్నవి. సాంఘిక, చారిత్రక, పౌరాణిక, రాజకీయ, ఆర్థిక, జానపద, దేశభక్తి, శృంగార, సంఘ సంస్కరణ, వినోదాత్మక, అధిక్షేప, స్త్రీవాద, దళితవాద, హేతువాద, వైజ్ఞానిక మొ॥ ఇలా వివిధ రకాల బేధాలతో అనేక కథానికలు తెలుగు సాహిత్యంలో వచ్చినప్పటికీ సంపూర్ణ కథానిక లక్షణాల ఛట్రంలో నిలబడే కథలు కొన్ని వందలు మాత్రమే ఉండవచ్చు. ఆవిధంగా సంపూర్ణ కథానిక లక్షణాల ఛట్రంలో ఒరిగే ఒక కథానిక 'సావుకూడు' ఈ కథానిక సంపూర్ణ కథానిక లక్షణాల కోణంలో విశ్లేషణ చేయడమే ఈ వ్యాసం ఉద్దేశం.

'సావుకూడు' అనే కథానికను రచించినది బండి నారాయణ స్వామి గారు అనంతపురం పట్టణంలో 1952 జూన్ నెల 3న జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు హొన్నూరప్ప, పోలేరమ్మలు ఉపాధ్యయుడుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. ఈయన నలభైదాకా కథానికలు, నాలుగు నవలలు రచించారు. ఈయన రచించిన కథానికలలో వానరాలె, నడక, తెల్ల దయ్యం, సావుకూడు మొ॥ కథలు స్వామి గారికి ఎంతో మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఈయన రచించిన 'శప్తభూమి' నవలకు తానా సంస్థ 2017లో నిర్వహించిన నవలల పోటీలో బహుమతి పొందడమే గాక, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం కూడా లభించింది. ఈయన అనేక సాహితీ పురస్కారాలు అందుకున్నాడు. ఈయన రచనలపైన వామపక్ష భావజాలం, దళిత బహుజనవాదం ప్రభావం ఉంది.

కథానిక ప్రక్రియను పాశ్చాత్యులు, తెలుగు కవులు, సాహితీ విమర్శకులు మొ॥వారు నిర్వచించారు. ఆ నిర్వచనాలను పరిశీలించిన మీదట కథానికలో సర్వ సంపూర్ణంగా ఉండవలసిన లక్షణాలు ఆరు 1.సంక్షిప్తత, 2.ఏకాంశ వ్యగ్రత, 3.నిర్భరత, 4.స్వయం సమగ్రత, 5.ప్రతిపాద్య ప్రవణత, 6.సంవాద చాతుర్యం. ఈ ఆరు లక్షణాలను దృష్టిలో పెట్టుకుని కథకుడు కథానిక రాయాలి. ఇందులో ఏ ఒక్కదాన్ని ఉపేక్షించినా కథ రక్తి కట్టదు.

కథకుడు ఈ లక్షణాల్ని దృష్టిలో పెట్టుకుని కథ రాస్తే ఆ కథ మంచి కథ అవుతుంది. ఆ కథకుడు మంచి కథకుడు అవుతాడు.

బండి నారాయణ స్వామి గారు 'సావుకూడు' కథానికను సర్వ సంపూర్ణ కథానిక లక్షణాల ఛట్రంలో బిగించి రచించాడు. ఈ కథానికలో అనంతపురం ప్రజల జీవితం ఎంత దుర్భరంగా ఉంటుందో వారి జీవన విధానం ఎలా ఉంటుందో అనంతపురం జిల్లా మాండలికంలో కళ్యాణదుర్గం యాసలో రచించాడు.

**'సావుకూడు' కథానికలో 'సంక్షిప్తతా' లక్షణం :**

సంక్షిప్తంగా వుండటం కథానిక ప్రధాన లక్షణం వస్తువు



Scanned with OKEN Scanner

లోనూ, సంఘటనల్లోనూ, పాత్రల్లోనూ, సంవాదాల్లోనూ, విస్తృతి లేకుండా స్వామి గారు 'సావుకూడు' కథానికను హృద్యంగా తీర్చిదిద్దాడు.

అనంతపురం జిల్లాలో కరువు వచ్చింది. ప్రజలు గంజి తాగి, కలబంద గడ్డలు తవ్వుకుని తిని బతుకుతున్నారు. గడ్డికి, గింజలకు కరువు వచ్చింది. మనుషులకు పనులు లేవు. రెండేళ్ళ నుంచి వానలు లేవు. మూడేళ్ళ నుంచి పంటలు లేవు. మంచి బట్టలు లేవు, పిల్లలకు పెళ్ళిళ్లు లేవు. ఆకలికి ఆగలేక ఆడవాళ్ళు మానం అమ్ము కుంటున్నారు. డొక్కల్లోకి మోకాళ్ళు ముడుచుకుని కూర్చుంటున్నారు.

ఈ కథానికలో స్వామి గారు పెద్దప్పయ్య కుటుంబం గురించి వివరించాడు. ఒక రోజు పెద్దప్పయ్య చని పోయాడు. చనిపోవడమంత అదృష్టం లేదనుకున్నారు. ఊరిలో కొందరు, కానీ పెద్దప్పయ్య తన కోరిక తీర కుండానే చనిపోయాడు. బతుకంతా కష్టపడి, ముగ్గురు కొడుకులను పెంచి, పెద్ద చేసిన పెద్దప్పయ్య తన కడసారి కోరిక తీరకుండానే చనిపోయాడు.

పెద్దప్పయ్య కొడుకులు ముగ్గురు, పెద్దకొడుకు పేరు మారెప్ప, రెండో కొడుకు నాగన్న, పెద్దప్పయ్య వారిద్దరికీ చెరొక ఐదెకరాల పొలం ఇచ్చాడు. తాను తన భార్య చిన్న కొడుకు దగ్గర ఉండాలని అనుకొని అతనికి ఇంకొక ఐదెకరాలు అదనంగా ఇచ్చాడు. వాళ్ళింట్లోనే ఉంటు న్నాడు.

పెద్దప్పయ్య మంచాన పడ్డాడు. పెద్దప్పయ్యకు మాంసం పైన, 'కల్లు' పైన మనసు పోయింది. పెద్దప్పయ్య వయసులో మంచి తిండి పుష్టి కలవాడు. ఈ విషయాన్ని స్వామి గారు పెద్దప్పయ్య పాత్రలో ఆనాటి ప్రజల తిండి పుష్టిని ప్రతిబింబింపజేశాడు.

పెద్దప్పయ్యను చూసి పోవడానికి వచ్చిన పెద్దకొడుకు మారెప్పతో చాలాసార్లు అడిగి నాలుగు రూపాయలు ఇప్పించుకుని సారాతాగాడు. ఈ విషయం తెలిసిన మారెప్ప పెండ్లాము నానాగొడవ చేసింది. రెండో కొడుకు నాగన్నతో మంసం తినాలని అడిగితే ఆ కోరిక తీర్చలేక పోయాడు.

ఈ కథానికలో పెద్దప్పయ్య తిండి పుష్టి గురించి, ఆయన ముగ్గురు కొడుకుల దీనావస్థ గురించి వివరించి కరువు పరిస్థితులలో ఆనాటి ప్రజలందరూ చాలామటుకు పెద్దప్పయ్య కుటుంబం లాంటివే నని స్వామి గారి భావన. కరువు సమయంలో పెద్దప్పయ్య ఆఖరి కోరిక తీరక చనిపోయాడు. మాంసం అంటే బెమ్మెత్తి చని పోయాడు.

పెద్దప్పయ్య కర్మకాండలో కొడుకులు ముగ్గురు మూడు నూర్లు పెట్టి గొర్రి కోసి పెద్దకర్మను పూర్తి చేశారు. చివరలో పెద్దప్పయ్య పెండ్లాము భర్తపోయిన బాధకంటే, ఎవరెవరో వచ్చి గొంతు వరకు తిన్నారు. నాకు మాత్రం పులుసు పోశారు తప్ప నాలుగు ముక్కలు వేయలేదు. మీయమ్మ కడుపు కాలా అంటూ శాపనార్థాలు పెట్టింది. ఆకలి, కోరికలు మానవ సంబంధలను కూడా మరచి పోయేలా చేస్తాయన్న విషయాన్ని చాలా హృద్యంగా సన్నివేశ కల్పన చేశాడు బండి నారాయణ స్వామి గారు.

ఈ కథానికలో పెద్దప్పయ్య, పెద్దప్పయ్య కొడుకులు, కరువు చిత్రణ,పెద్దప్పయ్య రెండో కొడుకు నాగన్న పెండ్లాము ఆరోగ్యం బాగా చేయిస్తానంటే వేరే వాడితో లేచిపోవడం పెద్దప్పయ్య మాంసం కోనం బెమిసి పోవడం, కడసారి కోరిక తీరకపోవడం, పెద్దప్పయ్య చనిపోయిన తర్వాత పెద్దమనుసుల సూచనతో మారెప్ప పెద్ద కర్మకు ఖర్చు పెట్టడం, పెద్ద కర్మ రోజున గొర్రి కోయడం, పెద్దప్పయ్య పెండ్లాము మొగుడు పోయి నాడని బాధపడకుండా, నా మొగాన నీళ్ళు చారు పోసినారు. ముక్కలంతా ఎవరెవరో తినిపోయినారు అని శాపనార్థం పెడుతుంది.

బండి నారాయణ స్వామి గారు 'సావుకూడు' కథానికలో అనవసర విషయాల జోలికి పోకుండా కథను నడిపించాడు. సంక్షిప్తత కథానికకు ప్రధాన లక్షణం



Scanned with OKEN Scanner

అందుకే కథానిక రచయితకు చాలా సంయమనం అవసరం.

**'సావుకూడు' కథానికలో 'ఏకాంశ వ్యగ్రత' :**

మొత్తం కథానిక అంతకూ ఒకే ప్రధానాంశం లక్ష్యంగా ఉండాలి. దీన్నే వస్త్వైక్యం అంటారు. ప్రారంభంలో కథకుడు ఈ విషయం మీద ప్రధానంగా దృష్టిపెడతాడో అదే విషయాన్ని దారి మళ్ళించకూడదు. కథలో అక్కడక్కడ ఇతర విషయాలు వచ్చినా ప్రధాన విషయం మరుగున పడి పోకుండా చూసుకోవడం కథకుడి ప్రధాన లక్ష్యం కావాలి.

'సావుకూడు' కథానికలో వస్త్వైక్యం ఉంది. కరువు వలన కుటుంబాలు ఎలా చితికి పోతాయో, మానవుడు ఆకలికి, అవసరాలకు ప్రాముఖ్యం ఇచ్చినట్లుగా మానవ సంబంధాలకు ప్రాధాన్యం ఇవ్వడని తెలియజెప్పడమే కథానిక ఉద్దేశం. కరువు చిత్రణ ద్వారా కరువులో పెద్దప్పయ్య లాంటి వ్యక్తులు కడసారి కోరిక తీరకుండానే చనిపోవడం, తండ్రి అంత్యక్రియల సమయంలోనూ, పెద్ద దినము నాడు పెద్దప్పయ్య కుటుంబ సభ్యుల ప్రవర్తన, ఆనాటి కరువు మానవ సంబంధాలను ఎంత దారుణంగా దెబ్బతీసిందో రచయిత స్వామి గారు కరువు చిత్రణ మీద మాత్రమే తన దృష్టిని వుంచి 'సావుకూడు' కథానికలో వస్త్వైక్యాన్ని సాధించాడు.

**'సావుకూడు' కథానికలో 'నిర్భరత' :**

కథానిక చదివేటప్పుడు రెప్పపాటు కానీ, రాసేటప్పుడు మనస్సుకు ఏమరుపాటు కానీ రానీయని లక్షణాన్ని నిర్భరత అంటారు. రచయిత కథ చెప్పేటప్పుడు మనస్సులో మరో అంశానికి చోటు ఇవ్వకూడదు. కథ చదివేటప్పుడు పాఠకుడు విసుగు చెందకుండా ఉండాలంటే కథలో 'నిర్భరత' ఉండాలి.

సావుకూడు కథానికలో స్వామి గారు నిర్భరత లక్షణాన్ని వందశాతం పాటించాడు. కథను ఆసాంతం చదివేలా చేస్తుంది. పాఠకున్ని 'సావుకూడు' కథానిక ఏకబిగిని చదివిస్తుంది. ఆలోచింపచేస్తుంది. పెద్దప్పయ్య తిండి పుష్టి కలవాడు. కొత్తగా పెళ్ళయిన రోజుల్లో పెద్దప్పయ్య తన పెండ్లాము ఎన్ని ముద్దలు పెడితే అన్ని ముద్దలు తానే తినేవాడు. పెండ్లాము ఆకలిని గమనించని తిండిపోతు పెద్దప్పయ్య. పెద్దప్పయ్య పెండ్లాము బానకడుపోనికి ఇచ్చి చేశారని, పెళ్ళానికి కూడు ఎయ్యని మొగునితో కాపురం ఎట్లా చేసేదని ఎక్కిళ్ళు పెట్టింది, పుట్టింటికి వెళ్ళిపోయింది.

పెద్దమనుషులు పెద్దప్పయ్యని పంచాయితీకి పిలిపించారు. 'పెండ్లానికి కూడు ఎందుకు పెట్టలేదని' ప్రశ్నించారు. పెద్దప్పయ్యకి అర్థం కాలేదు. తనకు తెలియదని అది పెట్టింది తాను తిన్నానని, తాను తినొద్దు అనలేదని పెద్దప్పయ్య బదులు చెప్పాడు. చివరకు పెద్దమనుషులు 'కరువులో పుట్టాము. ఎంత తిన్నా కడుపులు నిండవు, కడుపునిండా తినడానికి కుబేరులకు కాము, కడుపు ఎండగట్టలేనోడివి పెండ్లాన్ని ఎల పోషిస్తావు? పిల్లలు పుడితే ఎలా సాకుతావు' అంటూ హితవు చెప్పారు. ఈ అంశమే గాకుండా పెద్దప్పయ్య అనారోగ్యంతో మంచం మీదున్నాడు. మాంసం గురించిన కలవరింత పాఠకులను కథను ఆసాంతం చదివేలా జీవితాంతం గుర్తుకు పెట్టుకొనేలా చేస్తుంది.

**'సావుకూడు' కథానికలో 'స్వయం సమగ్రతా లక్షణం':**

కథలోని వస్తువు దానికదే సమగ్రంగా వుండాలి. అవసరమైందేదో కొరవడినట్లు కానీ, అనవసరమైంది చోటు చేసికున్నట్లుగా పాఠకునికి అనిపించకూడదు. కథానిక పరిమాణంలో నవల కన్నా చాలా చిన్నది కానీ స్వయం సమగ్రత అనేది కథానికలో ఖచ్చితంగా ఉండాల్సిన లక్షణం.

'సావుకూడు' కథానికలో వస్తువు స్వయం సమగ్రంగా ఉంది. కరువు చిత్రణ, పెద్దప్పయ్య సంసారం, అతని సంతానం, పెద్దప్పయ్య కడసారి కోరిక నెరవేరక పోవడం.



Scanned with OKEN Scanner

పెద్దప్పయ్య చనిపోయిన తర్వాత అంత్యక్రియలు, పెద్దప్పయ్య పెద్దదినము నాడు ముసలి గొర్రెను కోయడం, పెద్దదినము అయిన మూడు రోజులకు పెద్దప్పయ్య పెండ్లాము ఏడవడం మొదలు పెట్టింది. 'ఎవరెవరో వచ్చి గొంతు వరకు తిన్నారు. నామగాన నాలుగు తునకలు వెయ్యలేదు, పులుసు పోశారు, మీయమ్మ కడుపుకాలా' అంటూ శాపనార్థాలు పెట్టింది. ఈ విధంగా సావుకూడు కథానికలో 'స్వయం సమగ్రత' అనే కథానిక లక్షణం పుష్కలంగా ఉంది.

**'సావుకూడు' కథానికలో 'ప్రతిపాద్య ప్రవణత' :**

ప్రతిపాదించదలచుకొన్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని దాని వికాసానికి అనుగుణంగా రచన సాగించాలి. సావుకూడు కథానికలో అనంతపురం జిల్లా గ్రామీణ జీవనాన్ని కరువు ఏ విధంగా దెబ్బతీసిందో, మానవత్వాన్ని కూడా ఏవిధంగా మంట కలిపిందో చాలా అద్భుతంగా చిత్రించాడు బండి నారాయణ స్వామి గారు. కరువు సీమలో ప్రజల జీవితం ఎంత దుర్భరంగా ఉంటుందో, వారి జీవన విధానం ఎలా ఉంటుందో స్వామి గారు 'సావుకూడు' కథానికలో పాఠకుల మనోనేత్రాల ముందు నిలిపారు. ఆకలి మనుషులను ఎలా శాసిస్తుందో, మారుస్తుందో ఈ కథలో ప్రతిపాదించారు. తను ప్రతి పాదించదలచుకున్న కరువు చిత్రణను పెద్దప్పయ్య పాత్ర ద్వారా, అతని కుటుంబ సభ్యులు, పెద్దమనుషులు, బంధువులు, పాత్రల ద్వారా సావుకూడు కథానికా వికాసానికి అనుగుణంగా రచన సాగించాడు.

**'సావుకూడు' కథానికలో 'సంవాద చాతుర్యం :**

సంభాషణా రూపంలో సాగే వాక్యాలు ఒకానొక ప్రధా నాంశాన్ని ఆవిష్కరించేటట్లుగానో, ఒకానొక పాత్ర వ్యక్తిత్వాన్ని ప్రదర్శించేటట్లు గానో ఉండాలి. ప్రతి సంభాషణ కథకు ప్రయోజనం కలిగించే విధంగా వుండాలి. కథలో సంభాషణలు క్లుప్తంగా, నిత్యజీవిత వ్యవహారానికి దగ్గరగా వుండాలి. ఈ సంభాషణలు ప్రజా జీవనాన్ని ప్రతిబింబించాలి. భాష సరళంగా, సుందరంగా వుండాలి. భాషా శైలి పాఠకుల్ని ఆకట్టుకొనే విధంగా వుండాలి. ఈ విషయాల్లో కథకుడు జాగ్రత్త వహిస్తే కథ రక్తికట్టుతుంది.

సావుకూడు కథానికలో కథకుడు బండినారాయణ స్వామి గారు సంవాద చాతుర్యాన్ని తనదైన శైలిలో రచించి కథకు ప్రాణం పోశాడు. దానికి కొన్ని ఉదాహరణలు చూద్దాము.

"ఇప్పటికి నెలదినాల కిందట - ముద్ద పెట్టి సాకే సిన్న కొడుకు ఇంట్లో మంచమెక్కె ముసిలోడు. అప్పుడు పెద్దకొడుకు మారిప్ప నాయనను చూసి మాట్లాడించి పోదమని వచ్చె. ఎట్లుంది నాయనా పానానికి?" అని అడిగె

"ఇంక ఎక్కువనాల్లు బతకన్నానేను" అనె ముసిలోడు

"అవేం మాటలు నాయనా?" అంటూ మనసు నొచ్చుకొనె కొడుకు

"నిజ్జం నాయనా! నా శరీరం బాధ నాకు తెలుసు" అంటూ కంటతడి పెట్టుకుని. రొవంత సుస్తీ సేసి పైసురుకు లేస్తే అమెరికాకు పొయ్యేవాల్లు ఉండారు. పానం మీదకి వస్తే పక్క ఊరికి బస్సెక్కిపోయి ఒక సూది వేయించుకునే దానికి దుడ్లు లేవు. వయసు పానమైతే. ఎట్లబ్బా రోగ మొచ్చింది. మందులకు దడ్లు లేవు" అని సింత చేయ్యొచ్చు.

"ముసలి పానములే ఈ పొద్దు కాకపోతే రేపన్నా పొయ్యేది" అంటూ సాగే సంభాషణ సావుకూడు కథా నికను పాఠకుడు ఊపిరిబిగబెట్టి చదివేలా చేస్తుంది.

"ఈ పొద్దో రేపో సచ్చిపోతాడనుకున్న ముసిలోడు కడుపులో కల్లు పడేటప్పటికి లేచి కూర్చుండె."

"బోలె గట్టి పానమబ్బా ముసిలోనిది! మనం సావ ల్సిందే గాని ముసిలోడు సావడు" అని ఊర్లో అంతా నవ్వుకుండిరి!"

"ముసిలోడు నిజ్జంగా సచ్చిపోతాడనుకుని ఊరకే



Scanned with OKEN Scanner

నాలుగు రూపాయలు ఇస్తేనే? బుద్ధిలేని నా కొడుకుని ఎనకా ముందూ ఆలోచించకుండా తొందరపడితి'' అనుకుండె పెద్దకొడుకు మారెప్ప.

కథకుడు స్వామి గారు సంభాషణ చాతుర్యంతో కథకు ప్రాణం పోశాడు. అనంతపురం జిల్లా మాండలిక శైలిలో సాగే సంభాషణలు కథలో చెప్పదలచుకున్న కరువు ప్రజల జీవితాలను ఎలా ఆడుకుంటుందో, ఆకలి మనుషులను ఎలా శాసిస్తుందో, మారుస్తుందో, మానవ సంబంధాలపై ఎలాంటి మార్పు చూపిస్తుందో చక్కగా నాటకీయతతో పాఠకులపై ముద్రవేశాడు. తెలుగు కథానిక ప్రక్రియలో నూటికి నూరు శాతం కథానిక లక్షణాలు కలిగిన కథలు చాలా తక్కువ. ఏదో ఒక లక్షణం లోపిస్తుంటుంది కానీ స్వామి గారి సావుకూడు కథానికలో పొల్లు పోకుండా అటు పాశ్చాత్యులు, ఇటు తెలుగు సాహితీ విమర్శకులు అంగీకరించిన కథానిక లక్షణాలు అన్నీ వున్న సంపూర్ణ కథానిక ఇది. పాఠకులు ఎన్నో కథలను చదువుతుంటారు. సంపూర్ణ కథా లక్షణాలతో వచ్చిన కథానికలు పాఠకుల మనోఫలాకాలపై ముద్రితమై ఉంటాయి. ఆవిధంగా సావుకూడు కథానిక సంపూర్ణ కథానిక లక్షణాలు కలిగి వుండడం వల్ల తెలుగు సాహితీ కథానిక చరిత్రలో గుర్తించుకోదగ్గ కథగా పాఠకుల మదిలో నిలిచిపోతుంది.

**ఆధార గ్రంధాలు :**

1. తెలుగు సాహిత్య చరిత్ర - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న
2. 'సావుకూడు' కథానిక - బండి నారాయణ స్వామి (సాహితీనందనం నుండి)
3. బండి నారాయణ స్వామి - వికీపిడియా
4. కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి.

★★★



Scanned with OKEN Scanner

| | |
|---|---|
| 70. మహాభారతంలో ఆదర్శపాత్ర - మహానుభావుడు విదురుడు | 316 |
| - రామకృష్ణ ఇమకుల్ల | |
| 71. భారతంలో గురుదక్షిణ - సంబంధాలు వ్యక్తిత్వం | 324 |
| - డా॥ హెచ్.కిషన్ | |
| 72. హనుమంతుని పాత్ర - వ్యక్తిత్వ వికాసం | 329 |
| - వేదాంతం శరత్‌చంద్ర | |
| 73. భగవద్గీత - వ్యక్తిత్వవికాస సూత్రాలు | 332 |
| - డా॥ కె. విజయవేణి | |
| 74. ఇతిహాస భారత సమకాలీన వ్యక్తిత్వ వికాసం | 337 |
| -పోలపల్లి శ్రీకాంత్ | |
| 75. మహాభారతములో మహారాణి కుంతీదేవి వ్యక్తిత్వం | 339 |
| - జోషి మధుసూదన శర్మ | |
| 76. పోతన మహాభాగవత అవతారికా పద్యాలు - సద్గుణప్రేరకాలు | 343 |
| - ఆకొండి వెంకటలక్ష్మి | |
| 77. "భారతంలో ఉపాఖ్యానాలు - వ్యక్తిత్వ వికాసం" | 348 |
| - షేక్ షానాజ్ బేగం | |
| 78. రామాయణ భారత భాగవతాలు - స్నేహం - వ్యక్తిత్వ వికాసం | 354 |
| - డా. రాపోలు శ్రీనివాస్ | |
| 79. ఆదర్శ వ్యక్తిత్వానికి ప్రతీక - సీతాదేవి | 360 |
| - డా॥ బత్తుల అశోక్ కుమార్ | |
| 80. నలోపాఖ్యానం - దమయంతి పాత్ర చిత్రణ - వ్యక్తిత్వ వికాసం | 365 |
| - బి గంగాదేవి | |
| 81. భాగవతంలోని మానవ సంబంధాలు - వ్యక్తిత్వ వికాసం | 368 |
| - బి. ఈరనారప్ప | |
| 82. నన్నయ ఆంధ్రమహాభారత అవతారిక - సామాజిక సాంస్కృతిక దృక్పథం | 372 |
| డా॥ కొయ్యా శ్రీనివాసులు, | |
| 83. భాగవతంలో అంబరీషుడి వైశిష్ట్యం | 376 |
| - డా॥ ఎం.లక్ష్మయ్య | |
| 84. ఆంధ్రమహాభారతంలోఉదాత్తపాత్రలు- వ్యక్తిత్వవికాసం | 380 |
| - అంకే మదన్‌మోహన్ | |

# 82. నన్నయ ఆంధ్రమహాభారత అవతారిక - సామాజిక సాంస్కృతిక దృక్పథం

డా. కొయ్యా శ్రీనివాసులు, తెలుగు విభాగాధిపతి & రీడర్, యస్.బి.యస్.యస్. ప్రభుత్వ కళాశాల, కడప, ఫోన్ నెం.9492625280 & 7013334162

ఒక కవి ఏ ప్రయోజనం కోసం, ఎవరి ప్రేరణతో, ఏ పరిస్థితుల్లో కావ్య రచన చేస్తున్నాడో వివరించే కావ్యభాగం, లేదా కావ్యారంభంలో మొత్తం మీద కావ్యం ఏవిధంగా అవతరించిందో తెలియజేసేదే అవతారిక. కవి తన కావ్యాన్ని ఎందుకు రాస్తున్నాడో, ఎవరు రాయమన్నారో, ఎవరికి అంకితం ఇస్తున్నాడో, రచనశైలి ఏవిధంగా ఉంటుందో తెలియజేస్తూ రచించిన భాగాన్ని 'అవతారిక' అంటారు. దీన్ని కావ్యావతారిక అని కూడా అంటారు. అవతారికను ఇప్పుడు ముందుమాట, పీఠిక, ఉపోద్ఘాతం అని కూడా పిలుస్తారు. కావ్య అవతారికల వల్ల కొన్ని ముఖ్యమైన అంశాలు తెలుస్తాయి. అవి

1. కృతికర్త - అతని కాలం - నివాసం - వంశక్రమం
2. కృతిభర్త వివరాలు
3. కావ్యేతి వృత్తం - కథాసారం
4. రచనా రీతులు - అభిప్రాయాలు
5. చారిత్రక అంశాలు
6. సుకవి - కుకవుల ప్రస్తావన - కవితా వాతావరణం
7. లాక్షణికమైన అంశాలు
8. ఇతర కవులతోపాటు ఇతర కవుల రచనల ప్రస్తావన
9. కొందరు పూర్వకవుల వివరాలు
10. సాహిత్య, సామాజిక, చారిత్రక అంశాలు.

తెలుగులో నన్నయ భారతం మొదటి గ్రంథం అలాంటి ఆదికావ్యంలో 'అవతారిక' తొలి భాగం. ఇది తరువాత కావ్యాల్లోని అవతారికలకు మార్గదర్శకం చేసింది. ఇది తెలుగులో అవతారికలకు ఒక ఒరవడిని మార్గదర్శకం చేసింది.

కావ్యాన్ని ఒక ప్రార్థనా శ్లోకంతో ఆరంభించడం సంస్కృత కావ్యాల్లో కనిపిస్తుంది. కానీ ఒక కావ్యం రాయడానికి గల కారణాలు, ప్రేరణ, పోషకులు, పురస్కారం, పూర్వకవులను స్తుతించడం, సుకవులు చేసిన వాటిని కొనియాడడం, సమకాలీన కవి పుంగవులను ప్రస్తుతించడం మొదలైన అంశాలతో కూడిన 'అవతారిక' భాగాన్ని ప్రవేశపెట్టడం అనే ప్రక్రియను నేర్పింది మాత్రం నన్నయే. ఇది బహుశా కన్నడ కావ్యాల్లో నుంచి తెలుగులోకి వచ్చిన కవి సంప్రదాయంగా భావించవచ్చు.

సంస్కృతం కావ్యాల్లో అవతారిక మంగళ శ్లోకంతో ఆరంభమవుతుంది. నిర్విఘ్నంగా కావ్యం కొనసాగేందుకు ఈ మంగళ శ్లోకం ముఖ్య లక్షణం. లాక్షణికులు ఈ మంగళ శ్లోకాలను "ఆశీర్నమస్క్రియావస్తు నిర్దేశో వాపి తన్ముఖమ్" అని పేర్కొన్నారు. అయితే ఈ మంగళశ్లోకం ఆశీర్వచనం ఉండటానికి గాను, భగవంతునికి నమస్కరిస్తున్నట్లుగా గానీ, ఆ కావ్యకథను సూచిస్తున్నట్లుగా ఉండాలని లాక్షణికుల అభిప్రాయం. ఈ మంగళ శ్లోకానికి కొన్ని లక్షణాలను పండితులు పేర్కొన్నారు.

BHAVAVEENA
Vol. 19, Issue. 10(2), October 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# కర్పూర వసంత రాయలు - సినారె సాహితీ వైభవం

- కొయ్యా శ్రీనివాసులు, తెలుగు విభాగాధిపతి & లెక్చరర్, యస్.టి.యస్.యన్ ప్రభుత్వ కళాశాల, కదిరి.

బహుముఖ ప్రజ్ఞాశాలి సింగిరెడ్డి నారాయణ రెడ్డి, సి.నారాయణ రెడ్డిగా, 'సినారె'గా సుప్రసిద్ధులు. పద్యం, గేయం, వచనకావ్యాలు, నాటికలు, గజళ్ళు, ముక్తకాలు, అనువాదాలు, విమర్శ, పరిశోధన, బుర్రకథ, యాత్రా సాహిత్యం, ఇలా అనేక ప్రక్రియల్లో ఎనభైకి పైగా రచనలు చేసిన సాహితీ సార్వభౌముడు సినారె. సి.నారాయణ రెడ్డి సినిమా పాటల రచయితగా కూడా లబ్ధ ప్రతిష్ఠుడు. సినారె తెలుగు సినిమాకు 3500లకు పైగా పాటలు రచించి సినిమా పాటల సాహిత్యాన్ని సుసంపన్నం చేసి సినీ అన్నమయ్యగా పేరు గడించాడు.

సి. నారాయణ రెడ్డి, కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా హనుమాజీపేట గ్రామంలో 29-07-1931న జన్మించారు. తండ్రి మల్లారెడ్డి రైతు, తల్లి బుచ్చమ్మ గృహిణి. ఉన్నత చదువులు చదివిన సినారె గారు ఎన్నో ఉన్నత పదవులు, బహుమతులు పొందాడు. భారతదేశంలో సాహిత్యంలో ఉన్నత పురస్కారమైన జ్ఞానపీఠ పురస్కారం (1988) కూడా పొందిన సాహితీ కృషీవలుడు సినారె. 1992లో భారత ప్రభుత్వ 'పద్మభూషణ్'తో సత్కరించింది.

సి.నారాయణ రెడ్డి గారు చిన్ననాట నుండే కవితా రచన మొదలు పెట్టినారు. సినారె గారు 1953లో 'నవ్వని పువ్వు' సంగీత నృత్య నాటిక ప్రచురించారు. అది మొదలు చనిపోయే దాకా నిరంతరం రచనలు చేశారు.

"ఊపిరాడడం లేదు -ఉక్క పోస్తోంది ఏసిగదిలో
కారణం తెలిసిపోయింది - కవిత రాయలేదు ఇవాళ"

కవిత్వం రాయనిదే ఉండలేని సింగిరెడ్డి నారాయణ రెడ్డి 2017 జూన్ 12న మరణించేంత వరకు కవితా వ్యాసంగం లోనే గడిపాడు.

సి.నారాయణ రెడ్డి రచనలన్నీ అత్యుత్తమ శ్రేణికి చెందినవే. కానీ ఆయన రచనల్లో అత్యంత ఆకర్షణీయమైన రచన 'కర్పూర వసంతరాయలు' ఈ కథా గేయ కావ్యాన్ని సినారె గారు 1957లో ప్రచురించారు. ఈ గేయ కావ్యాన్ని ప్రసిద్ధ చరిత్రకారుడు మల్లంపల్లి సోమశేఖర శర్మకు అంకిత మిచ్చాడు నారాయణ రెడ్డి గారు. ఈ గేయకావ్యాన్ని సినారె గారు తన సొంత గొతుకతో ఎంతో ఇష్టంగా ఆలపించేవారు.

కర్పూర వసంతరాయలు రెడ్డిరాజుల చరిత్రకి సంబంధించిన శృంగార రసప్రధానమైన అయిదాశ్వాసాల కథాగేయ కావ్యం. ఇది ఆధునిక యుగమున వెలువడిన గేయ ప్రబంధముగ కీర్తిని సంపాదించుకొంది. హృద్యమైన వర్ణనలు, సరసమైన సన్నివేశాలు, రమ్యమైన శబ్ద ప్రయోగాలు ఈ గేయ ప్రబంధాన్ని విశిష్ట కృతిగా తెలుగు సాహిత్యంలో నిలబెట్టాయి. మాత్రా ఛందస్సులో రచింపబడ్డ ఈ కృతిలో సినారె మాత్రా ఛందస్సుతో 'సరిగమలు' ఆడుకున్నారు. సాహితీ ప్రియులను చక్కని ఊహాలోకంలో విహరింపజేసే రసార్ద్ర కావ్యము కర్పూర వసంతరాయలు.

కర్పూర వసంతరాయలులో ఒక చారిత్రక ఇతివృత్త శకలాన్ని ఆధారంగా తీసుకొని దాని చుట్టూ అల్లిన అందమైన కథ వుంటుంది. చారిత్రక ఆధారాలు ఉన్న ఈ కావ్యంలో కుమార గిరి రెడ్డి, లకుమ, రాణి ప్రధాన పాత్రలు. కుమారగిరి రెడ్డి, లకుమలు చారిత్రక వ్యక్తులైనా రాణి పాత్ర మాత్రం చరిత్రలో కనిపించనిది. అనురాగానికి, ధర్మానికి మధ్య లకుమ అనుభవించిన సంఘర్షణ కావ్యంలో ఆర్ద్రపూరితం. ప్రజాశ్రేయస్సు కోసం ఆమె కథ విషాదాంతంగా ముగుస్తుంది. కావ్యనాయిక లకుమ ఒక నాట్యకత్తె, ఈమె నాట్యం కారణంగానే రెడ్డి రాజైన కుమారగిరి రెడ్డి గారు 'వసంత రాజీయం' అనే నాట్య శాస్త్రాన్ని రాయగలిగాడు. "నేటికినీ లకుమ అందెల

ఝుణత్కారముల వినిపించు కొండవీటను వీచు వాయువులు" అని ఆమెకు శాశ్వతత్వాన్ని అపాదిస్తాడు సినారె గారు కర్పూర వసంతరాయలు గేయ కావ్యంలో.

కర్పూర వసంతరాయలు శృంగార రస ప్రధానం గానూ, అంగరసాలుగా కరుణ, వీర రసాలను వెలిగించిన ఉదాత్తరచన. ఇది అయిదాశ్వాసాల గేయ కావ్యం. మొదటి ఆశ్వాసంలో వసంతోత్సవాల్లో నాట్యం చేసే లకుమను రాజు చూడడం జరుగుతుంది. రెండవ ఆశ్వాసంలో లకుమ పట్ల రాజు, రాజు పట్ల లకుమ విరహాన్ని పొందుతుంది. మూడవ ఆశ్వాసంలో లకుమను రాజనర్తకిగా చేసి ఆమెను వెంట తీసుకొని రాజు తీర్థయాత్రలకు వెళతాడు. నాల్గవ ఆశ్వాసంలో ప్రత్యేకంగా నిర్మించిన కేళీ మందిరంలో లకుమ నాట్యాన్ని చూస్తూ ఆమే లోకంగా, ఆమే ప్రాణంగా బతుకుతూ 'వసంత రాజీయం' అనే నాట్య గ్రంధాన్ని రాజు రచించాడు. ఐదవ ఆశ్వాసంలో లకుమ సాంగత్యంలో రాజు రాజ్యాన్ని మరచిపోయాడని రాణి కలతపడి, రాజ్య క్షేమం దృష్ట్యా రాజును విడిచి పెట్టమని రాణి లకుమను ప్రాధేయ పడగా, లకుమ ప్రాణత్యాగం చేస్తుంది.

జయ జయ సమగ్రాంధ్ర - సర్వం సహా భార
సంభరణ శేషాహి రూపా! అంటూ
(రాజు కుమారగిరి రెడ్డి వసంతోత్సవాల్లో
పాల్గొనడానికి వెళ్తుంటే)

వందిమాగధులు చేసిన స్తోత్రముతో కావ్యం ప్రారంభ మవుతుంది. మొదటి ఆశ్వాసంలో వసంతోత్సవాల నిర్వహణ, లకుమ నృత్యం సన్నివేశాలు ప్రధానం.

వసంతోత్సవాల్లో పాల్గొనడానికి రాజును చూచి "పంచభూతములొక్కపరి ఓ వసంత ప్రభూ! యంచు మైమరచిపోయి శబ్దించినవి" అంటాడు కవి.

రాజు కుమారగిరి రెడ్డి ఒక ఏనుగు మీద ఎక్కి సాగి పోతున్నాడు - ఐరావతం మీద ఉన్న ఇంద్రుడిలా! పైగా శచీసమేతుడైన ఇంద్రుడిలా, ఆ ఏనుగుపై సతీ సమేతుడై ఆసీనుడైన రాజు వెంట బావ కాటమవేముడు, మంత్రులు, దండనాథులు, అశ్వ, పదాతి బలంతో పాటు ఇసుక వేస్తే రాలనంత జనం బయలు దేరింది. రాజు పరివారం నగర ఉద్యాన వనంలోని మన్మథ పూజా మంటపానికి చేరుకున్నారు. పూజకు వేళయిందని విప్రులు రాజుకు సూచనలు చేశారు. అప్పుడు రాజు

"అక్షతవిడి విఘ్నేశున కంజలించె - శివునిపైన
హిమాంబువులు చిల్కరించె
గుప్పెడంత కుంకుమ పొడి - గుప్పెను అచ్చరల పైన
దోసెడన్ని పూవులెత్తి - పోసెను మధుమూర్తిపైన

మన్మధ పూజ ముగించాడు రాజు. ఈ మన్మధ పూజను రాజు ప్రారంభించింది చైత్రశుద్ధ త్రయోదశినాడు. వసంతోత్సవాలు ఈ త్రయోదశితో ప్రారంభం నగరోద్యా వనంలో మన్మధ పూజతో ఈ ఉత్సవాలు మొద లయ్యాయి. ఈ వసంతోత్సవంలో ఒకరి మీద ఒకరు పరిమళాలు చల్లుకోవడం. రాజు వసంతోత్సవాలు ఆరం భిస్తూ మృగమరం. శ్రీచందనం దోసిళ్ళతో ఎత్తి ప్రజలమీద చల్లాడు. అప్పుడు ప్రజలు ఒకరి మీద ఒకరు కర్పూరం చల్లుకున్నారు. కళ్ళల్లో కాశ్మీర ధూళిని కొట్టుకున్నారు. ప్రౌడాంగనలు కొత్త కోడళ్ళను చేరి చెవుల్లో పన్నీరు చిలికి వాళ్ళకు దొరక్కుండా పరుగో పరుగు

"ఎటు చూచిననూ కపురమే గంధమే - ఏదెసను
ఆనందమే అందమే
కర్పూర కస్తూరి - కా చందనములతో
నేలయే కాదు నిం - గియు పరిమళించినది.

అది నగరోద్యానవనం అందులో అందమైన పాలరాతి వేదిక. అక్కడ వసంతోత్సవ నృత్యము. నీల మేఘము రీతి కన్పించే తెర, ఆ తెర తొలగగా, మెరుపులా మెరు స్తుంది ఒక నర్తకి. ఆమెయే లకుమ. లకుమ నృత్యము కవి వర్ణనలలోనే చదవాలి తప్ప ఊరికే చెబితే చాలదు. ఆమె లావణ్యము, నాట్యకౌశలాన్ని చూసి

"తన పైన పారిజాతములు - జల జల కురిసి
నటుల పూలకించె - నాయవనీపతి"

నృత్యము సాగగా, సాగగా

"ప్రభువు తన్మయుడయ్యె - ప్రభువు చిన్మయుడయ్యె
ప్రభువు లకుమాలగ్న - పంచ ప్రాణుడయ్యె"

ఆనంద పరవశుడైన రాజు, ఒళ్ళు తెలియక నర్తకి దగ్గరికి వెళ్ళబోతాడు. రాజు లేవకుండా రాణి అతని భుజం మీద చేయి మోపింది. రాణి అలా ఆపడం అసూయ వల్లకాదు, మర్యాద పాటించడం కోసం రాణి అలా చేసింది. మహారాజు లకుమ నాట్య కౌశలాన్ని మెచ్చి తన మెడలోని రత్నహారమును తీసి నర్తకి మెడలో వేస్తాడు రాజు కర్పూర వసంతరాయలు. దండతో పాటు అతని చేతులు కూడా ఒక్క క్షణం దండలా అమరుతాయి ఆమె కంఠసీమను. అంటే రాజు రెండు చేతులకు ఆభరణాలు న్నాయి. అవి కూడా లకుమకు అలంకారమే! అప్పుడు జనుల హర్షధ్వానాలు ఆకాశాన్ని అంటుతాయి. అయితే లకుమ ముగ్ధకదా!

"సిగ్గుతో తలవాల్చి - మొగ్గయయ్యెను లకుమ" మరి రాణి సంగతి "నవ్వలేక లోన నవ్వుకొన్నది రాణి"

ఇక చంద్రుడైతే - "నింగిలో తారాధినేత పల్చని
మొయిలు
ముసుగు తెరతోడ మోమును చాటు చేసికొనె"

రెండవ ఆశ్వాసంలో కర్పూర వసంతరాయలుగా బిరుదాంకితుడైన కుమారగిరి రెడ్డి రాజు అనుభవించిన విరహవేదనతో పాటు లకుమ అనుభవించిన విరహ వేదన, వర్ణనా ప్రధానమైన సంఘటనలతో పాటు లకుమను రజనర్తకిగా చేయాలన్న ఆలోచనతో రాజు తన మంత్రి కాటయ వేమారెడ్డిని పిలిపించి "ఆమెను రాజనర్తకిగా చేయగనభిలాషము నాకున్నది" అంటూ తగిన ముహూర్తం పెట్టించమని చెప్పడం వంటి విషయ ప్రధాన ఘటనలకు ద్వితీయ శ్వాసం ఆలవాలమైంది. సి.నారాయణరెడ్డి గారి కవితామృతానికి ఒక మచ్చు తునక ద్వితీయాశ్వాసం, ఇందులోని విరహ వర్ణనలు ప్రబంధ కవుల శైలికి ధీటుగా రచించాడు సినారె.

వసంతోత్సవాల్లో భాగంగా నర్తకి లకుమ నాట్యం రాజును బాగా ఆకర్షించింది. కనులు మూసినా, తెరచినా లకుమా స్వరూపమే గుర్తొస్తోంది.

"నాటి రేయి కుమారగిరి రా - ణ్మౌళి కన్నుల
రెప్పవాలదు
ఎపుడో దాటిన దర్ధరాత్రము - ఎగయు ఊహల
రెక్కవాలదు"

అందుకే పాన్పుపై చల్లిన మల్లెపువ్వులు వసంత రాయలకు పల్లేరు కాయల్లగా తోచినాయి. ఆనాటి రాత్రి రాజు విరహావస్థ చెప్పనలవి కాలేదు.

"ఈ ప్రక్కన పొరలె - ఆ ప్రక్కన పొరలె
పాన్పుగాదు చంద్ర నిప్పు - పై అతడు దొరలె"

రాజు నిదుర పట్టక పక్కమీద నుంచి లేచాడు. ఆ పక్కకు తిరిగి చూస్తే తననే చూస్తున్న రాణి కనిపించింది. అప్పుడు రాజు రాణి తనను, తన వికారాలను గమనిస్తోందా అనుకున్నాడు. తిరిగి పడుకున్నాడు. నిదుర పట్టీ పట్టని కలలో లకుమ గురించే కలకన్నాడు.

"రాజు కనులు విప్పి చూచె - లకుమ లేదు, రాణి తోచె
క్రుంగి, చేతిలోని రాణి - కొంగు నంత జోవిడిచె"

ఇంతలో వైతాళికుల మేలు కొలుపులు వినిపించాయి. రాజు విరహావస్థను కవితామృతంతో, వర్ణనాచాతుర్యంతో రసవద్ఘట్టంగా చిత్రించాడు.

అక్కడ రాజమందిరంలో వసంతరాయుని విరహ వేదన, ఇక్కడ తనపాన్పుపై లకుమ విరహ వేదన

"ఇచట రాజును బోలె లకుమయు - అచట వెర్రిగ
పొరలె పాన్పున
ఆమెకు అదే అర్ధరాతిరి - అవేతారలు అదే జాబిలి"
"ఎప్పుడు చూచిన చంద్రుడేమరి - ఎపుడు పూచిన తారలేనే
డెందుకో అవి యెల్ల అమృత - స్యందులై డెందము
గలంచెను"

లకుమ కూడా రాజు వలె విరహవేదనకు గురియై నిదుర పట్టీపట్టని కలలో రాజును గురించి కల కనింది.

"ప్రాకె నా పాము మెడపై - లకుమ ఒడలెల్ల జడుపై
కెవ్వుమని కేక నిడెను - ఉవ్వెత్తు ఎగిసి పడెను"

లకుమ కల చెదిరింది. రత్నహారం ఉంది. మెరుస్తున్న ఆ హారాన్ని కనులకు అద్దుకొని ముద్దు పెట్టుకుంది.

రాజుకు వసంతోత్సవ వేళ లకుమా నాట్యం మదిలో చెదరి పోలేదు. నిత్యం రాజు మదిలో లకుమా నామ స్మరణే. అందుకే రాజు ఆస్థాన నర్తకిగా నియ మిద్దామని కాటయ వేమునితో చెప్పడం, అయన మనసు అంగీక రించపోయినా రాజు మాటకు ఎదురు చెప్పలేదు. ఆస్థాన నర్తకిగా లకుమను నియమించిన వార్త

"లకుమకావార్త - కల్వ నెలంత కంటి పా
పల పైన పాలవె - న్నెల సోకి నటులయ్యె"

కాని రాణికి మాత్రం ఆ వార్త

"రాణి కావార్తక - ల్వ నెలంత చెవులలో
ఖర కరుని అశ్వరిం - ఖల చప్పుడుగ తోచె"

మూడవ ఆశ్వాసంలో తన మిత్రుడు, శ్రేయోభిలాషి కాటమ వేమునితో సంప్రదించి లకుమను రాజనర్తకిగా పట్టం కట్టిస్తాడు. ఆ తరువాత వసంతరాయలు లకుమ తన వెంటరాగా, అహెూబిల క్షేత్రానికి యాత్ర వెళ్ళి అక్కడ చెంచులక్ష్మి సమేత నరసింహస్వామిని ఆరాధిస్తాడు. స్వామి ముందు లకుమ అందమైన చెంచెతగా నృత్యం చేస్తుంది.

"మోముపై శ్రీగంధ - మున్న దెక్కడిదిరా సింగా?
పూల పాడి తప్పయే - ముందునే? నా సామిరంగా
తలపైన కురులు చి - క్కులు చిక్కులై పాయెనేలా?
పులితోడ పోట్లాడ - వలసి వచ్చెనె చారుశీలా"

ఈ విధంగా నృత్యం చేసిన తర్వాత, లకుమ, రాయలు స్వామిని దర్శించుకున్నారు. ఉగ్ర నరసింహ మూర్తి రూపము చూడడం తోనే లకుమ బెదిరిపోయి మూర్ఛిల్లి పోతుండగా రాజు భుజం మీద ఓరిగింది. రాజు లకుమను రెండు చేతులతో ఒడిచి పట్టుకొని లేవ దీశాడు. ఆ దృశ్యం

"రాజును లకుమయు గుండెలు - రాచి కొనగ
చూచికొనిరి
ఆ చూపులు విడిపోవుట - కై మోములు దించుకొనిరి"

అందరూ అఖరిసారిగా అహెూబిల నృసింహస్వామికి దండం పెట్టుకున్నారు. అక్కడ నుండి దక్షిణ కాశీగా పేరొందిన ద్రాక్షారామానికి పయనం అయ్యారు.

"పూల వింటి దొర నిల్వున - కాలిపోవ నెట్లు సైతు
శివ గిరిజల బిగి కౌగిలి - చెదరిపోవ నెట్లు సూతు

అని" శివుని కౌగిటిలో పార్వతిలాగా, పార్వతి కౌగిటిలో శివుని లాగా నా కౌగిటిలో నీవు, నీ కౌగిటిలో నేను అంటాడు. కానీ, వెంటనే 'ఏ మన్నాను! ఏమన్నాను' అని తత్తరపడతాడు, పరిజనులు, విభ్రాంతులవుతారు.

వారి ప్రేమ దాచడానికి ఇక వారికి శక్యం కాదు. తన్మ యత్వంలో మునిగిన లకుమ రాజును గట్టిగా కౌగి లించుకుంటుంది. అప్పుడు లకుమ ప్రియవచనాలు ఇలా ఉన్నాయి.

"నాదేవరా! నా గుండియ - పొదున రతనాల మొల్క
నా మనసే పంజరమ్ము - గా మెలగిన రామచిల్కా!"

పట్టి, పట్టి ఏడుస్తుంది లకుమ. అపుడు వసంతరాయలను మనసారా కౌగిలించుకుంటుంది అపుడు

"రాజు మరల లకుమా! యని - ప్రాణ పంచకం
నదించగా పిల్చెను"

చతుర్థాశ్వాసంలో లకుమ సమేతంగా రాచనగరుకు తిరిగి వచ్చిన కుమారగిరి రాయల నడవడిక ప్రజలకు నచ్చదు, రాజు పక్క వుండ వలసిన మహరాణి స్థానంలో ఒక రాజనర్తకి ఉండడాన్ని ప్రజలు గునగున లాడుకుంటారు.

చతుర్థాశ్వానంలో వసంతరాయులు లకుమకై రమ్యమైన కేళీమందిరమును నిర్మిస్తాడు. ఈ సందర్భంలో సినారె వర్ణనలు ఎంతో సహజత్వంతో, చమత్కారంగా ఉంటాయి. వసంతరాయలు రాజ్యాన్ని విస్మరించి, అందరినీ నిర్లక్ష్యం చేసి, లకుమయే లోకంగా, ఆమె

నాట్యాన్ని దర్శిస్తూ, ఆమె శరీరాన్ని అనుభవిస్తూ

"లకుమయే గానమ్ము లకుమయే ప్రాణమ్ము
లకుమయే నాదబిందు కళానిధానమ్ము"

రాజుకు రోజూ అస్తమానం లకుమ తోనే కళాకేళి, లకుమ కనులు మోడ్చితే రాయలకు రాత్రి, ఆమె కనులు విరిస్తే పగలు, లకుమయే లోకమైతే, అతనికి సూర్యనితో పనేమిటి. అనంతకోటి బ్రహ్మాండం, నిఖిల సృష్టి అంతా లకుమలోనే! ఆమైకంలో అద్భుతమైన 'వసంతరాజీయం' అనే నాట్య శాస్త్ర గ్రంథాన్ని రాశాడు.

రాజు ఆజ్ఞతో కాటయ వేముడు విజయనగరం మీదకు దండు వెళ్ళి, విజయుడై తిరిగివస్తాడు.

"కాటవేముడు నూత్న సౌధము - కలయజూచుట గుర్తు పట్టిన
రాయడాతని నడిగె హరిహర - రాయలకు కుశలమా? బావా?
"నెలల తరబడి జరిగినట్టి ఆ - నిన్ జతుండై హరిహరుడు
నన్ శరణువేడి అనుంగుపుత్రిని - హరిహరాంబను కాన్కవెట్టెను" అంతట కొంతకాలానికి
"వాసరమ్ములు గడచిపోయెను - మాసములు గమయించిపోయెను
రాణి వేదన గుండెలో పెను - రాచపుండుగ మారి పోయెను"
"రాయడు వేశ్యాలోలుండని - రాజ్యములో గుసగుస హెచ్చెను
రాయడు లకుమాదాసుండని - రచ్చలపై చర్చలు రెచ్చెను"

ఈ విధంగా రాణి మనోవేదనకు లోనై ఆరోగ్యం చెడింది. కాటయ వేముడు రాజు భవకేళీ మందిరానికి వెళ్ళి వసంతరాయా! రాజ్యానికి మీరు కొంత దూర మవడంవల్ల ప్రజల్లో అశాంతి ప్రబలి, శత్రురాజుల ప్రాబల్యం పెరిగింది. ఇక రాణి విషయం, ఆమె మంచాన పడింది. మీ దర్శన భాగ్యానికి మంత్రులు, అధికారులు ఎదురు చూస్తున్నారు. మీరొక్కసారి కొలువుకు రండి, మిగిలిన విషయాలు నేను చూసుకొంటాను అన్నాడు కాటయ వేముడు. రాజు సరే అన్నాడు. కాటయ వేముడు పొంగి పోయాడు కానీ రాజు మాత్రం

"బంగరు సంకెలలో తన - పాణి యుగ్మమరికి నటుల
ఓటు వడుచు రాయండా - నాటి నిశిభము నీడ్చెను"

పంచామాశ్వాసంలో కథాగతిని సినారె వేగంగా నడిపాడు. కాటమవేమునికి రాజు ఆస్థానానికి వస్తాను అని మాట ఇచ్చాడే గానీ, లకుమను విడిచి ఆస్థానానికి వెళ్ళాలనిపించలేదు. లకుమ పక్కన లేని క్షణాలు భారమైన యుగాలుగా గడుస్తాయి. ఏదో విధంగా చివరకు రాజు సభకు విచ్చేశాడు. ఒక్కసారిగా 'జయ జయ కొమరగిరి ధరేశ్వర' అంటూ సభికులు స్తుతి గావించారు. రాజు సింహాసనంపై కూర్చున్నాడు. సభనంతా కలయ జూచి మౌనంగా కొంచెం సేపు ఉన్నాడు. ఇంతలో ఎవరో రాజుకు చెప్పారు 'లకుమ కాలు బెణికిందని' రాజు సభాస్థలిని వదలి కేళీమందిరానికి వెళ్ళాడు. అప్పుడు సభికులు

"ఒక నర్తకికి కాల్బెణుకుటేమి - ఎకిమీడు పర్వులెత్తుట ఏమి
ఒక చిన్న ఘటన జరుగుట యేమి? - ఒడ్డోలగమ్ము వీడుట యేమి?
సభకిది తిరస్కారం - సభ్యతకిది సీత్కారము"

అంటూ సభికులు గుసగుస లాడుతూ నిష్క్రమించారు. కాటయ వేముడు అవమనా పడ్డాడు. రాజు కేళీ మందిరంలో లకుమ చరణాలకు రాజు అశ్రుబిందువు లతో భాష్పాభిషేకం చేస్తున్నాడు.

"ప్రియా!నీదు కల్మాత్రమె - బెణకి పోవలేదు సుమా!
నాజీవ నవామృత భాం - డమే తొణకినది లకుమా!

చిన్న పిల్లాడిలా బావురుమంటూ బాధపడుతున్న రాజును లకుమ ఓదారుస్తోంది. నొప్పేమీ లేదని, తగ్గి పోతుందని సముదాయించింది. ఈ విధంగా ప్రేమ లోకంలో మునిగి తేలుతున్నారు లకుమ, వసంత రాయలు.

రాజు కొలువు విడిచి, తిరిగి కేళీమందిరానికి వెళ్ళిపోయాడని తెలిసినప్పటి నుంచి రాణి మనసు మనసులో లేదు. కానీ తన గోడు ఎవరు పట్టించు

కుంటారు? మంచంపై ఉన్న రాణిని చూడడానికి కాటయ వేముడు వచ్చాడు. అప్పుడు కాటయ వేమునితో

"ఇన్ని నాళ్ళుగ నా యెదను దహి - యించు బాధను దాచి యుంచితి
ఈ దినమ్మున మాత్రమన్నా - ఏలకో చలియించి పోయితి"

అంటూ తన బాధనంతా వెళ్ళ గక్కింది. వెంటనే కాటయ వేముడు రాజు దగ్గరికి వెళ్ళి రాణి గారి ఆరోగ్యం బాగాలేదని, మీరు ఆమెను ఒకసారి వచ్చి చూడాలని, మీరు చూడకపోతే ఆమె మనకు దక్కదనే విషయం చెప్పాడు. కాటయ వేముని మాటలు రాజు గుండెను తాకాయి. అటు చూస్తే రాణి, ఇటు చూస్తే లకుమ ఎంచుకునే సమస్య తగిలింది రాజుకు జవాబు లేదను కుని కటయ వేముడు వెనుదిరిగాడు. రాణి అనారోగ్యం విషయం తెలిసిన లకుమ చాలా బాధపడింది. కాటమ వేముడు రాణి దగ్గరికి వెళ్ళి విషయం చెప్పాడు. కన్నీళ్ళు కార్చాడు. రాణి బాధ చెప్పనలవి కాదు!

రాణి ముసుగు వేసుకొని చెలికత్తెలతో బయల్దేరింది లకుమ ఇంటికి, తలుపు తట్టి లకుమా! అని పిలిచింది. లకుమ లేచింది. అప్పుడు రాణి లకుమతో

"నీపయిన్ ఒక ఘోరభారము - మోపగా వచ్చితిని చెల్లీ
పాలముంతువో! నీటముంతువో - బాధ్యతను గమనించి తల్లీ"

ఈ మాటలు లకుమ గుండెల్లో బాకుల్లా దూసు కెళ్ళాయి. ముసుగులో ఉన్న రాణి వెళ్ళిపోయింది.

"ఎటుల వాగ్దానమ్ము తీర్తును - ఎటుల రాయని వీడనేర్తును
ఎందుకీ హృదయమ్ము నిచ్చితి - నీశ్వరా! ఈ సాని దానికి"......


అంటూ లకుమ ఓ నిర్ణయానికి వచ్చింది. పొద్దు పొడిచింది. రాజు ముందు నృత్యం చేసింది. నాట్యం చేస్తూ చేస్తూ పిడిబాకును తీసి పొడుచుకుంది. రాజు ఆశ్చర్యపోయాడు. క్షణంలో రాజు ఒడిలో లకుమ కన్ను మూసింది. రాజు గుండె చెరువైంది. గుండెలో దిగివున్న పిడిబాకును రాజు తీశాడు. ఆ పిడికివున్న ఉత్తరం చదువుకున్నాడు. తిరిగి రాణిని, రాజ్యాన్ని చూసుకోమన్నది ఆ ఉత్తరం సారాంశం. లకుమ మరణించడంతో రాజు అంత:పురానికి చేరుకున్నాడు రాజు. భర్తను తిరిగి దారికి తెచ్చుకునేందుకు రాణి తన బాధ్యతను నెరవేర్చింది.

సినారె గారు ఈ కావ్యం రాయటానికి రాజ నర్తకి లకుమ, కర్పూర వసంతరాయలు బిరుదాంకితుడైన కుమారగిరి రాయలు. వీరి ప్రేమ వృత్తాంతంలో రాణి పాత్ర కల్పిత పాత్ర. కానీ కాటమవేముని పాత్ర మాత్రం చరిత్రలో ఉన్నది. సినారె రచించిన కావ్యాలలో అత్యుత్తమ గేయకావ్యం కర్పూర వసంతరాయలు. దీని లోని ప్రతి గేయము పాఠకునికి రసానుభూతిని ప్రసాదిస్తుంది. ఈ చక్కని మధురమైన గేయ కావ్యాన్ని ఎన్నిసార్లు చదివినా తనివి తీరదు. ఈ మధురమైన గేయ కావ్యాన్ని సి.నారాయణ రెడ్డి గారు తన మధురమైన కంఠంతో ఆలపించిన రికార్డింగ్ ఆడియోతో ఈ గేయ కావ్యం మరింత అమరత్వాన్ని పొందింది. ఈ గేయ కావ్యం చదివినప్పుడల్లా రసహృదయులను ఒక స్వప్న లోకంలో విహరింపజేస్తుంది. సినారె రచించిన సాహిత్యం లోనే గాకుండా తెలుగు కావ్య జగత్తులో 'కర్పూర వసంత రాయలు' ఒక అమర కావ్యం.

**ఆధార గ్రంథాలు :**

1. కర్పూర వసంతరాయలు (గేయ కావ్యం) - డా॥ సి.నారాయణ రెడ్డి, (మనస్విని ప్రచురణాలు, హైదరాబాద్) (ఐదవ ఎడిషన్ - 2000).
2. సి.నారాయణ రెడ్డి కర్పూర వసంతరాయలు (కావ్యపరిచయం) - ఆచంట జానకిరామ్.
3. తెలుగు సాహిత్య చరిత్ర - డా॥ద్వా.నా.శాస్త్రి
4. సి.నారాయణ రెడ్డి - వికీపీడియా

★


ISSN 2319-2550
బెంగళూరు
తెలుగుతేజం
మహాకవి, కళాప్రపూర్ణ, పద్మభూషణ్
డా. బోయి భీమన్న జీవితం - సాహిత్యం
శ్రీశ్రీ కళావేదిక శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం శాఖ-అనంతపురము
జాతీయ సదస్సు - ప్రత్యేక సంచిక
నిర్వహణ
శ్రీశ్రీ కళావేదిక
మహాబోధి సాహిత్యవేదిక
ISO

# 27. బోయి భీమన్న రచనా దృక్పథం

డా॥ కొయ్యా శ్రీనివాసులు, తెలుగు విభాగాధిపతి, యస్.బి.యస్.యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కడప. ఫోన్ నెం.9492625280, ఇ-మెయిల్ :koyyasrinivasulu@gmail.com

ప్రతి కవికీ, రచయితకు ఒక దృక్పథం ఉంటుంది. కవులు రచయితలు తమ రచనల ద్వారా కవితా దృక్పథాన్ని రచనా దృక్పథాన్ని వెల్లడిస్తారు. జాతీయవాదం దృక్పథాన్ని కల్గియున్న బోయి భీమన్న సామాజిక చైతన్యాన్ని ఆశించి, రచనలు చేసి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవి, రచయిత. బోయి భీమన్న 1911 సెప్టెంబరు 19న తూర్పుగోదావరి జిల్లా మామిడి కుదురు గ్రామంలో ఓ దళిత కుటుంబంలో జన్మించారు. నాగమ్మ, పుల్లయ్య ఆతని తల్లిదండ్రులు. వీరికి మంది సంతానంలో ఆరుగురు పిల్లలు. ఒక ఆడపిల్ల జన్మించారు. పుల్లయ్య తన మగ పిల్లలకు వరుసగా ధర్మరాజు, భీమన్న, అర్జునుడు, నకులుడు, సహదేవుడు అని పేర్లు పెట్టారు. భీమన్న 1935లో బి.ఏ. పట్టభద్రులై ఉత్తీర్ణులై 1937లో బి.ఈడి పూర్తి చేశారు. "గుడిసెలు కాలిపోతున్నాయి" గ్రంథానికి కేంద్రం సాహిత్యఅకాడమీ అవార్డు లభించింది. 2001లో భారత ప్రభుత్వం భీమన్నను పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. లెక్కలేనన్ని రచనలు చేసి, జీవితంలో ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన భీమన్న 2005 డిసెంబర్ 16న మరణించారు.

బోయి భీమన్న రచనలు సుమారు 70కి పైగా ఉన్నాయి. అవి వివిధ ప్రక్రియలకు చెందినవి. పద్య రచనలు, గేయ రచనలు, వచన రచనలతో పాటు నాటక రచనలను కూడా చేశారు. సామాజిక దుస్థితులను రూపుమాపడానికి తన రచనల ద్వారా నిరంతర కృషి చేసిన మహనీయుడు భీమన్న. కవిగా భీమన్న సామాన్యుని ఆవేదనలను తన రచనల్లో ప్రతిబింబింప చేశారు.

**భీమన్న రచనలు:**

**పద్య కావ్యాలు:**

రాగవైశాఖి, రాజీవం( కవితా సంకలనం), అంబరం కోసం నుండి అనంత తత్వంలోకి, గుడిసెలు కాలిపోతున్నాయి, భీమన్న ఉగాదులు, భీమన్న కావ్య కుసుమాలు, పైత్యం నా ఆస్తి హక్కు , పిలిచే పెన్ను మీద కత్తులు, కూలీ శతకం, రాగోదయం, ఆశానంద తాండవం, గిల్లి చెలంపాట్లు, మధుబాల, మధుగీత, చేదు నిజం మొదలైనవి.

**నాటకాలు:**

పాలేరు, కూలీ రాజు, అయోమయం, ప్రగతి, పడిపోతున్న ఆఖరి గోడలు, రాగవాశిష్ఠం, ఆదికవివాల్మీకి, దేవయ్యానుడు, ధర్మవ్యాధుడు, హాలహాలం, విజయఫల ప్రదర్శనం (నాటకాల సంపుటి) , పరశురామ విజయం, చంద్రాహాస (ఠాగూర్ రచన చిత్రాంగద నాటికకు అనువాదం) మొదలైనవి.

**వచన రచనలు:**

పిల్ల పర్వాన్వేషణం, జైనీ జన భాగవతం, అన్నదాత వైరం, పురాణాలలో మాల గురించిన మాటలు, ధర్మం కోసం పోరాటం, అంబేద్కరిజం, అంబేద్కర్ మతం జాగరణం బాటలు మొదలైనవి.

ఆధునిక తెలుగు సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని, స్థాయిని సంపాదించుకున్న మహాకవి కళాప్రపూర్ణ పద్మ విభూషణ్, భావ విప్లవ కవి బోయి భీమన్న. సాహిత్యంలో నూతన సృష్టి గావించడమే భీమన్న ప్రధానోద్దేశ్యం. రాయడం ఆయనకు వరదా. తన 11వ ఏట నుండి తను చనిపోయే వరకు నిరంతరం కవిత రచన సాగించారు. పద్యం, గద్యం, గేయం, నాటకం, నాటికలు, లేఖలు, శతకం, వ్యాసం, వచన కవిత్వం ఇలా అన్ని ప్రక్రియలలోను 70 వరకు గ్రంథాలు రాసిన సాహితీమూర్తి భీమన్న. ఆయన ప్రతి రచనలోను సమాజాన్ని, మానవత్వాన్ని సాధించారు. తన కావ్యాలకు తానే వ్యాఖ్యా